THE ANDHRA PATRIKA MADRAS
ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0 టు, ప్యాకింగ్‌పోస్టేజి రూ 1-5-0
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

Regd No. M, 1118 సంపుటం 38 సంచిక 49 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 21-5-1951 వెల 1 అణా

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

నూనె తగాదాపై పర్షియాకు రాయబారవర్గాన్ని పంపడానికి బ్రిటన్ సుముఖత

కొరియాకు సైన్యాలనుపంపమను అమెరికా విజ్ఞప్తికి ఇండియా, పాకిస్థాన్ లతిరస్కృతి

వాషింగ్టన్, మే 19 కొరియాకు సైన్యములను పంపవలసిందని ఇండియా పాకిస్థాన్లకు అమెరికా విజ్ఞప్తి చేసినట్లు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మైఖేల్ మాక్డెర్మాట్ ఈ వేళ యిక్కడ వెల్లడించాడు.

ఈ విజ్ఞప్తికి ఇండియా పాకిస్థాన్ల వద్దనుంచి సుముఖమైన సమాధానమే వస్తుందో లేక విముఖమైన సమాధానమే వస్తుందో తాను చెప్పజాలనని మాక్డెర్మాట్ అన్నాడు

"బిక్యరాజ్యసమితి తమకన్న కొరియాలో పోరాడేందుకు సైన్యాలను పంపవలసిందని ప్రతిదేశానికీ విజ్ఞప్తి చేస్తున్నాము

సైన్యాలను ఇచ్చేందుకు సిద్ధంగా వున్న దేశాలను అవసరమైతే సైన్యాలను పంపవలసిందని కోరుతున్నాము ఇండియా పాకిస్థాన్లకు ఐక్యరాజ్యసమితి ఒకటే రెండు వర్తమానాలు ఇటువంటి విజ్ఞప్తులు చేయటం జరిగింది; కాని ఆ అడగటం ఎప్పుడు అడిగారో మాత్రం తాను సరిగా తెలియదు"

ఇండియా సైన్యాలను పంపదు

న్యూఢిల్లీ మే 19 భారత ప్రభుత్వం సైన్యాలను పంపటం సంభవం కాదని న్యూఢిల్లీలో అధికారవర్గాలు వ్యాఖ్యానం చేశారు

ఉత్తర కొరియాను దురాక్రమణదారుగా గర్హిస్తూ జూన్‌లో బిక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని ఆమోదించివున్నా, భారత ప్రభుత్వం కొరియాకు యింతవరకు సైన్యాలను మాత్రం పంపలేదు ఇందుకు గల కారణాలు ఏమిటంటే + ఒకటి, భారతీయ సైన్యాలను విదేశాలమీద దండయాత్ర చేయటానికి గాక స్వదేశరక్షణకు మాత్రమే ఉద్దేశించబడినవి; ఈ ఉద్దేశానికి తగినట్లుగానే చాటిని నిర్మించటం జరిగింది రెండు, భారత ప్రభుత్వానికివున్న సైన్యం దేశంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న అవసరాలకు కటాకటిగా సరిపోతుంది ఈ రెండు కారణాలవల్ల భారతప్రభుత్వం ప్రస్తుతం విదేశాలకు సైన్యాన్ని పంపించగల స్థితిలో లేదని అధికారులు అంటున్నారు అయినా భారత ప్రభుత్వం ఒక వైద్యదళాన్ని కొరియాకు ఇదివరకే పంపించివుంది ఈ వైద్యదళం చేస్తున్న సేవను ప్రశంసిస్తూ, బిక్యరాజ్యసమితి మాజీ పర్యవేక్షకుడైన జనరల్ మెక్నాఘ్టన్ భారత ప్రభుత్వానికి ఒక సందేశంకూడా పంపారు

పాకిస్థాన్‌కూడా సైన్యాలను పంపజాలదు

కరాచీ, మే 19 పాకిస్థాన్‌కూడా కొరియాకు సైన్యాలను పంపజాలదని పాకిస్థాన్ అధికారులు వ్యాఖ్యానించారు. బిక్యరాజ్యసమితిలో సభ్యులుగా ఉన్నందుకు పాకిస్థాన్‌తనకు చేత సైనికులతో సహాయపడటానికి సిద్ధంగానే వుంది కాని కాశ్మీర్ సమస్య యింకా పరిష్కారం కానందువల్ల, ఇండియా అఫ్ఘనిస్థాన్లతో తన సంబంధాలు విషమమవ కుండేందుకు ప్రస్తుతం విదేశాస్త్రసైన్యాలను పంపటం సాధ్యంకాదని కోరు అన్నారు

ఆత్మరక్షణలో ఇజ్రేల్ సామర్థ్యం

—(o)—

ప్రధాని బెన్‌గురియన్ ప్రకటన

విగాగ్ మే 18 "అరబ్ రాజ్యాలన్నీ వాదిచేసిన ఇతరులసహాయం అవసరం లేకుండా ఇజ్రేల్ ఆత్మరక్షణ చేసుకొనగలం"దని ఇజ్రేల్ ప్రధానమంత్రి డేవిడ్‌బెన్ గురియన్ గతరాత్రి ఇక్కడ ప్రకటించారు

హ్యూలే ప్రాంతంలో ముడుగుపీట తీసివేసే కార్యక్రమం కారణంగా పంపర్షణ ప్రారంభమైనట్లు జరిగిన ఆరోపణలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా చెప్పారు

ఆయన ఇంకా ఇలా ప్రకటించారు "ఈ వర్యాయం తటస్థ ఇరాన్‌తో కలసి అన్ని అరబ్‌రాజ్యాలు దండెత్తినా ఇతరుల సహాయం అపేక్షించవలసిన అవసరం మాకులేదు

"క్రిందటి అరబ్ ఇజ్రేలీ పోరాటం సమయంలో కన్న ఇజ్రేల్‌కు ఇప్పుడు ఎక్కువ సాధన సంపదలు ఉన్నవి"

ప్రధానికి బ్రిటిష్ విదేశాంగ మంత్రి మారిసన్ లేఖ

త్వరపడి కార్యాచరణకు దిగితే ప్రమాదకర ఫలితాలు ఏర్పడగలవని హెచ్చరిక

జాతీయంచేసే హక్కులేదని స్పష్టీకరణ

టెహరాన్, మే 19 "ఉభయ దేశాలకు లాభకరము న్యాయసమ్మతము అయిన మరొక కొత్త నూనె ఒడంబడిక జరుపుకునే నిమిత్తం పర్షియాకు వెంటనే ఒక ప్రతినిధివర్గాన్ని పంపగల"మని బ్రిటిష్ ప్రభుత్వం ఈ రోజున సూచించినది

టెహరాన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డ్ ద్వారా పర్షియా ప్రధానికి పంపిన లేఖలో బ్రిటిష్ విదేశాంగమంత్రి హెర్బర్ట్ మారిసన్ పైవిధంగా సూచించాడు

"నూనెపరిశ్రమ జాతిపరంచేసే విషయంలో స్వతంత్రించి కార్యాచరణకు పూనుకున్నట్లయితే ఆంగ్లో-పర్షియన్ సంబంధాలు విషమించగల"వని బ్రిటిష్ ప్రభుత్వం ఆ లేఖలో పర్షియాను హెచ్చరించినది ఈ ఉభయ దేశాల మధ్య సంబంధాలకు అభివృద్ధిపరచాలని కోరుతున్నట్లు కూడా బ్రిటిష్ ప్రభుత్వం తెలియపరిచినది

పర్షియా ప్రధాని డాక్టర్ మహమ్మద్ ముసాదిక్ అస్వస్థతగానున్న కారణంచేత విదేశాంగమంత్రి కాషర్ అజామీ బ్రిటిష్ రాయబారిని కలుసుకుని, ఆలేఖను అందుకున్నారు

పర్షియాభాషలోఉన్న ఆలేఖలో "నూనె పరిశ్రమను జాతిపరం చేసే హక్కు పర్షియా ప్రభుత్వానికి లేదని అధిక్షేపిస్తూ, ఈవివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించడంకూడా జరుగవచ్చునని బ్రిటన్ సూచించినది

బ్రిటిష్ లేఖను అందుకుని విదేశాంగ మంత్రి అజామీ బ్రిటిష్ రాయబారి తన ప్రభుత్వం తరఫున చెప్పిన మాటలు కూడా విన్నారు సాధ్యమైనంత త్వరలో ఈసంభాషణలను సమీక్షించి ప్రధాన మంత్రికి నివేదించగలమని కూడా ఆయన చెప్పారు

అనంతరం బ్రిటిష్ రాయబారి కర్నల్ సాన్సన్ రాజభవనానికి వెళ్లి పర్షియారాజుకు ఆలేఖ ప్రతిని సమర్పించారు

ఇక్కడి అమెరికన్ రాయబారి జాక్టర్ హెన్రీగ్రేడ్ కూడా ఈరోజున విదేశాంగ మంత్రి అజామీని కలుసుకుంటారు

బ్రిటిష్ లేఖలో ఇంకా ఇలా ఉన్నది- "రాయబారాలద్వారా ఉభయ పక్షాలకు సంతృప్తికరమైన విధంగా ఈనూనె తగాదా పరిష్కరించుకొనవచ్చునని బ్రిటిష్ ఇంకా ఆశిస్తున్నది

"ఈ తగాదాను మధ్యవర్తి నిర్ణయం ద్వారా పరిష్కరించుకొనడానికి అంగీకరించమని ఆంగ్లో ఇరానియన్ కూడా సంస్థ అధ్యక్షుడిని ఈ ఆర్థికనష్ట పర్షియా నిరాకరించి నట్లయితే, నూనె తగాదాను అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించవలసి వస్తుంది ఆవాదు పర్షియా కూడా అంతర్జాతీయ న్యాయస్థానంతో సహకరించి, ఈ తగాదా సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తుందని మా ఆశాభావం

నూనె పరిశ్రమ జాతిపరంచేసే హక్కు పర్షియాకు లేదు

రాయబారాలు జరపడానికి నిరాకరించి, స్వతంత్రించి కార్యాచరణకు పూనుకున్నా ఈ ఉభయ దేశాలమధ్య సంబంధాలు విషమించి, మహా నష్టదాయకమైన పరిణామాలకు దారితీయ గలవు

"1933 ఒడంబడికరీత్యా బ్రిటన్‌తో ఒడంబడిక జరుపుకొనకుండా నూనెసంస్థలో మార్పులు తీసుకుని కన్సెషన్కు పర్షియాకు లేదు

"నూనెసంస్థవల్ల ఇబ్బందులు కలిగితే, మధ్యవర్తి నిర్ణయంద్వారా వాటిని తొలగించు కొనవచ్చును"

అమెరికాతో సంప్రతింపులు

ఈ లేఖ పంపడానికిముందు దానిపై అమెరికాతో సంప్రతింపులు జరిపినట్లు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు లేదు లండన్‌లో ప్రకటించారు

పర్షియా నూనె పరిశ్రమ

జాతి పరంచేసేవిషయంలో అమెరికన్ పాంతీయ నిపుణులెవరూ పర్షియా తిరుగుబాటు పరిశ్రమ పడకవడానికి పూనుకోవరుగా అమెరికా విదేశాంగశాఖ నిన్న ప్రకటించినది ఆ ప్రకటన బ్రిటన్‌కు సంతృప్తికరంగా ఉన్నదని ఆ ప్రతినిధి చెప్పారు

సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డు బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులకై లండన్ వచ్చే అవకాశం ఉన్నదని అధికారులు సూచించారు

పర్షియాకు అమెరికా హితవు

వాషింగ్టన్, మే 19 నూనెపరిశ్రమ జాతిపరంచేసే విషయంలో ఏర్పడిన తగాదాను స్నేహంగా పరిష్కరించుకునే నిమిత్తం బ్రిటన్‌తో రాయబారాలు జరపవలసినదని అమెరికా పర్షియాను అభ్యర్థించినది ఆ విధంగా చేయక స్వతంత్రించి లోగడ ఆంగ్లో-ఇరానియన్ కూడా సంస్థతో జరుపుకున్న ఒడంబడికలను రద్దు చేయడానికి పూనుకున్నట్లయితే "మహా తీవ్రమైన పరిణామాలు సంభవించగల"వని కూడా అమెరికా హెచ్చరించినది

(2 వ పేజీ చూడుము)

చైనాపై పెద్ద పెట్టునయుద్ధానికి దిగితే ఆసియాలోపాశ్చాత్యులపనిఅయినట్లే

సంఘర్షణను వ్యాప్తిచేయడం ఏవిధంగామానినా మూర్ఖత్వమేనని బ్రిటిష్ యుద్ధమంత్రి స్ట్రాచీ హెచ్చరిక

యార్క్‌షైర్, మే 19 చైనా మీద యోచించిన దండయాత్ర చేయటం వినా మార్గాంతరం లేదని వాదించే వారిని బ్రిటన్ యుద్ధశాఖామంత్రి సర్ జాన్ స్ట్రాచీ ఈ వేళ తీవ్రంగా గర్హించాడు

"ఆసియా వ్యవహారం విశ్వరి నుల్లుమీద వుంది, ఆసియా అంతటా యుద్ధమే ప్రజ్వరిల్లుతుందో లేకపోతే శాంతే నెలకొంటుందో తేలిపోయే విషమ ఘడియలివి

పైశాచికమైన విమానాలతోను నౌకలతోను పెద్దఎత్తున దండయాత్రకుగాని దిగినట్లయితే ఆసియాలో పాశ్చాత్యరాజ్యాల ప్రాబల్యం రూపుమాసిపోవటం తథ్యం నిగ్రహతో మెలగటం, కక్షత్రువును ఉపేక్షించటంగానూ దౌర్బల్యాన్ని ప్రదర్శించటంగాను వ్యాఖ్యానించటం హాస్యాస్పదం చైనా వెంటనే రాయబారాలకు దిగితే సరేసరి, లేకపోతే బిక్యరాజ్య సైన్యాలతో పోరాడి పోరాడి చివరికి విసిగెత్తి తమంతతాము యుద్ధం మాని వేయవలసివస్తుంది, కనక ఏ విధంగా చూసినా మనం తొందర పడటం యుక్తం కాదు యుద్ధం దాదాపంతటదే సమసిపోయే అవకాశం వున్నప్పుడు వ్యవహారాన్ని వున్నట్లు వుండనివ్వటం మంచిది, గెలుపో ఓటమో నిక్కచ్చి చేసుకోటం కోసం అని యుద్ధాన్ని యింకా పరిత్యాగం చేయటం కేవలం మూర్ఖత్వమే అవుతుంది

సైన్యాలు యించుమించు ఎక్కడ వున్నవి అక్కడ వున్నట్లుగా యుద్ధం విరమించేయటం ఉభయపక్షాలకు శ్రేయస్కరం, ఇలాంటి ప్రతిపాదనవస్తే బిక్యరాజ్యసమితి దానిని తిరస్కరించకూడదని నా అభిప్రాయం

ఉత్తర కొరియాను ఆక్రమించుకోటానికి కానవ ప్రయత్నం ఎలా పర్యవసించిందో క్రితం సంవత్సరంలో మనం అంతా ప్రత్యక్షముగా చూచే ఉన్నాము అపాతపాతపాటు మళ్లీ పునరావృత్తం కానివ్వకూడదు ఏపరిస్థితిలో సైనికపరే సైనికో సంధి చేసుకోమని మనం పట్టుపట్టి మాట్లాడటమా లేక యుద్ధాన్ని దానంతటది పరిణి పోనివ్వటమా? ఇదే మనం యిప్పుడు తేల్చుకోవలసిన ప్రశ్న

అవసరమైతే సైన్యాన్ని ఉత్తరకొరియాలో కి దించవలసిందే కాని దించడంచటం దించడంతో పోవటమూ అనేది సైనికసైన్యాల చేతల్ని బట్టి నిర్ణయించుకో వలసి వుంటుంది"

నేపాల్‌కు నెహ్రూ ప్రయాణం

ఢిల్లీ, మే 19 భారత ప్రధాని పండిత జవహర్‌లాలు నెహ్రూగారు జూన్ 16 తేదిన నేపాలుకు వెళ్లి ఉపరాష్ట్రపతి పదవికి పోటీ పడుతున్నారు

జపాన్ సంధిచర్చలలో చైనాకు స్థానం

రష్యా ప్రతిపాదనకు అమెరికా అసమ్మతి

వాషింగ్టన్ మే 19 జపాను సంధి ఒడంబడిక గురించి జరిగే సంప్రతింపులలో చైనాను కూడా పాల్గొనవిధ్యాలని రష్యా చేసిన ప్రతిపాదనను అమెరికా తిరస్కరించింది అమెరికా ఈ ప్రత్యుత్తరాన్ని విదేశాంగశాఖ సహాయమంత్రి జార్జి పెర్కిన్స్ వాషింగ్టన్‌లోని రష్యన్ రాయబారి పామ్యుష్కిన్‌కు ఈ వేళ అందజేశారు అమెరికా ఇచ్చిన ప్రత్యుత్తరం పూర్తి స్వరూపాలో ప్రకటించబడుతుందని మాక్డెర్మాట్ అన్నాడు

భారత ప్రభుత్వ అభిప్రాయ నివేదిక

ఢిల్లీ, మే 19 జపానుతో వ్రాసికొనవలసిన సంధి పత్రమునుయొక్క ముసాయిదాను ఒకటి అమెరికా ప్రభుత్వము తయారు చేసి ఇండియా ప్రభుత్వమునకు పరిశీలనార్థము పంపించింది ఆ ముసాయిదా విషయమై ఇండియా ప్రభుత్వపు అభిప్రాయములను అమెరికా ప్రభుత్వమునకు అందజేయ బడెను

ఈ ముసాయిదాను రష్యా ప్రభుత్వము నిరాకరించింది బ్రిటను ప్రభుత్వము మరొక ముసాయిదాను తయారు చేసెను ఇండియా ప్రభుత్వము నివేదించిన అభిప్రాయములేవీ అధికార రీత్యా తెలియజేయ బడలేదు గాని, యీ క్రింది రీతిగా తెలియజేయ బడినట్లుగా ఊహింప బడుచున్నది యుద్ధములో ఓడింపబడిన రాజ్యమైనప్పటికీ వివిధమైన ప్రతిబంధకములు లేకుండా స్వతంత్రరాజ్యాల సమితిలో జపానును కూడా చేర్చుకోవలెను జపానుతో స్వతంత్ర సంధి పత్రమును వ్రాసికొనటకు రష్యా ప్రభుత్వానికి, కమ్యూనిస్టుచైనా ప్రభుత్వానికి అవకాశము లుండవలెను

కాశ్మీరుమధ్యవర్తి అమెరికానుంచి ప్రయాణం

కరాచీ మే 19 కాశ్మీరు వ్యవహారంలో ఇండియాకు, పాకిస్థానుకు కలిగిన తగాదాను పరిష్కరించుటకై బిక్యరాజ్యసమితిచే మధ్యవర్తిగా నియమింపబడిన డాక్టర్ ఫ్రాంక్‌గ్రాహంగారు జూన్ రేవ తేదిని అమెరికానుంచి ఇండియాకు ప్రయాణమగుచున్నారని పాకిస్థాను అధికారవర్గముల ద్వారా తెలియుచున్నది. గ్రాహంగారు మొదట ఇండియాకు వస్తారో, పాకిస్థానుకువస్తారో తెలియదు.

ఇండియాకు అమెరికా ఆహారధాన్యాల సరఫరా

సెనేట్‌షరతులపై సందిగ్ధపరిస్థితి

వాషింగ్టన్, మే 19 అమెరికా సెనేట్ ఆమోదించిన ఆహార ధాన్యాల బిల్లురీత్యా, అమెరికా ఋణం తీర్చుకొనడానికి గాను ఇండియా నిర్బంధంగా హామకైట్ సరఫరా చేయవలసి ఉంటుందా అనే విషయం ఇక్కడి న్యాయశాస్త్ర నిపుణులకు ఇంకా ఒక సమస్యగానే ఉన్నది పరమాణుశక్తి ఉత్పత్తికి అవసరమైన హామకైట్ ఎగుమతిపై భారత ప్రభుత్వం లోగడ ఆంక్ష విధించినది

సెనేట్ ఆమోదించిన సవరణ తీర్మానంలో ఇలా ఉన్నది -"ఋణం తీర్చుకొనడానికై ఇండియా హామకైట్ మాంగనీసు సరఫరా చేయవచ్చును అరికి సహకారసంస్థ భారతప్రభుత్వంతో జరిపే రాయబారాలతో తత్సంబంధమైన వివరాలు నిర్ణయించుకొనవచ్చును"

ఈ సందర్భంలో ప్రతినిధులసభ ప్రస్తుతం పరిశీలిస్తున్న బిల్లుపై ఓటింగుజరిగే పర్యంతం యీ చిక్కు విడదు; ప్రతినిధులసభలోని బిల్లు సవరించి, సరకులు సరఫరాచేయడం ద్వారా ఋణంతీర్చుకొనవచ్చును కాని, ఏయేసరకులు సరఫరా చేయవలసినది దానిలో ఉదాహరించడం జరుగలేదు

ఈ రెండుబిల్లులలోని భేదాలనుతొలగించడానికి ఉభయసభల సంయుక్తసంఘం జరిపే సమావేశంలో సెనేట్ ఆమోదించిన సవరణ తీర్మానం నిరాకరింప బడవచ్చునని తెలుస్తున్నది

బీహారు క్షామం బ్రిటిష్ ప్రధానికి విజ్ఞప్తి

లండను మే 19 బ్రిటిష్ ప్రధానమంత్రి యగు క్లెమెంటు అట్లీకి ఇంగ్లాండులోని లిబరలు పక్షనాయకుడగు క్లెమెంటు జేవిసు యీక్రిందిరీతిగా ఒక టెలిగ్రామును పంపెను ఇండియాలో బీహారునందు క్షామం అతి దారుణముగా వున్నది వెంటనే సహాయము చేయనియెడల మనలో శాశ్వతమనుభవించునని కామనువెల్తు రాజ్యాలు వెంటనే తమకు తోచిన సహాయము చేయజాలవా? వెంటనే సహాయము చేయవలెనని అయిక్యరాజ్య సమితికి విన్నవింపజాలవా? టెలిగ్రామయొక్క నకలు బ్రిటిష్ కన్సర్వేటివు పక్షనాయకుడైన విన్స్టన్ చర్చిల్‌కు కూడా పంపబడెను

ఉత్తర బీహార్ పరిస్థితి

న్యూఢిల్లీ, మే 20 "ఉత్తర బీహారులో తిండిగింజలు కొరతగా వుండటానికి తోడు కూలిచేసుకుని బ్రతికే బీదసాదలకు పని దొరక్కపోవటంవల్ల పరిస్థితి మరీ అధ్వాన్నంగా అయారైంది, ఒకవేళ తిండిగింజలు దొరికినా ప్రజాసామాన్యానికి అవి కొనుక్కొనే తాహతు లేకుండావుంది." అని ఢిల్లీ ఆర్థిక కళాశాల తాలూకు పరిశీలకులు అరుగురు ఉత్తర బీహారులో స్థితిగతులు పర్యవేక్షించిన మీదట తయారుచేసిన ఒక నివేదికలో ఉద్ఘాటించారు.

క్షామాన్ని నివారించటానికి ప్రభుత్వం చేసినకృషి ప్రశంసాపాత్రంగా వుందనీ, మార్చి ఏప్రిల్‌లలో ఆహారధాన్యాలను విరివిగా దిగుమతిచేయటం, కొనధాన్యాలడిపోలు పెట్టిభాన్యంపరపమైన సరలకు అమ్మించటం, పూర్వాంకంటె ఎక్కువమందికి రేషన్‌సౌకర్యాలు లభ్యపజేట్టు చెయ్యటం యీ మొదలైన పనులవల్ల పరిస్థితికొంత కుదుటబడి ప్రజలకు ధైర్యవిశ్వాసాలు తిరిగి సమకూరినవనీ కాని తిండిగింజలకొక్క నేందుకు డబ్బులేక పోవటంవల్ల అనేకమందికూలిజనం యింకా యాతనపడుతూ కాలక్షేపం వస్తూనేవుందనీ, వారానివేదికలో పెల్లడించారు ముఖ్యంగా మధుబానీ, పశ్చారాన్ని, ముజాఫర్‌పూర్ జిల్లాలలోబీదసాదలువాచాల కటకటపడుతున్నారు బీహారుకు 1952 జనవరిమాసాంతం దాకా కూడా ఆహారధాన్యాలు సప్లయిచేయవలసి వుంటూనేవుంటుంది

అమెరికాను ఎదుర్కొన్న అతి విషమ పరిస్థితి

ఐకమత్య మవసరమని ప్రెసిడెంట్ ట్రూమన్ ఉద్బోధ

వాషింగటను, మే 19 అమెరికా సాయుధసేనల ఉత్సవదినమున నేడు జరిగిన సమావేశములో అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమను యిష్టాగోష్ఠిగా ఉపన్యసిస్తూ యిలా అన్నారు

ఇదివర కెన్నడూ కని విని యెరుంగని క్లిష్ట విషమావస్థ నేడు అమెరికాలో ఏర్పడినది ఇటువంటి సమాపిషమావస్థలో అమెరికన ప్రజలలో అయికమత్యము అవశ్యకతగల ఈ విషమ పరిస్థితిని మనము దాటి గట్టెక్కనియెడల, యిందువల్ల కలిగెడి పర్యవసానం గ్రహించనియెడల, కొరియాయుద్ధం వల్ల కలిగిన నష్టముతో పోల్చితే పెద్ద జోక్కలో ఒక సీటిబిందువు ఎంతటి అల్పాంశమో అంత స్వల్పముగా నుండును దేశమధ్యమందు భిన్న రాజకీయ మతముల తిగవులాటలు పోటాపోటీలు అతిపేయవలెనా అమెరికా సంయుక్త రాష్ట్రీయులున్నూ మిత్రరాజ్యములున్నూ కాలము త్రోసి పుచ్చుటకై ప్రస్తుతము పెనగులాడుచున్నవి కొరియాలో పోరాడుచున్న మన సైనికులుగాని జపానులో అక్రమదారులు ఉన్నటువంటి శిబిరములగాని మన ఎదుట మేరలకు భంగకరాలుగా కాపాడుచున్నవి ఇక్కడ దేశమధ్యంలో ఉన్న మనము పొమ్మంగా సమాధానంగా వివాద పరిష్కారం చేసికొనుటకు కృషిచేస్తున్నాము ప్రపంచంలోని స్వతంత్ర రాజ్యాల కన్నింటికీ అమెరికా నాయకమణిగా నున్నది కొరియా యుద్ధరంగంలో మన యువకులు వృథాగా తమ ప్రాణాలు అర్పింపకూడదు, ఆ సంకల్పముతో సైనిక మనము అరుణకమత్యం కలిగి వ్యవహరించవలెను

'చిన్నచిన్న యుద్ధాలు తప్పవు'

లాయిబిల్లీ (కెంటకీ) మే 19 అమెరికను సాయుధసేనల ఉత్సవదినము నేడు జరిగినది ఈ సందర్భములో అమెరికా నౌకాదళ శాఖాధిపతియగు అడ్మిరలు ఫారెస్టు షెర్మనుగారు పెన్సెన్సి పక్లబ్బులో ఉపన్యసిస్తూ యిలా అన్నారు ప్రపంచంలోని స్వతంత్రరాజ్యాలు అంతర్గతపు దుర్బలమైన వాటి ఆత్మరక్షణశక్తి క్షీణించి పోతూ ఉంటే మనము ఏమీ శోకపడ కల్పించుకొనకూడదని అనుకుంటే తప్ప చిన్నచిన్న యుద్ధాలు స్వతంత్రరాజ్యాల రక్షణనిమిత్తమై అమెరికా చేయకతప్పదు బహుశా పెద్ద యుద్ధంకూడా చేయవలసిన అగత్యం కలుగవచ్చు అందుకు మనము సిద్ధపడియుండాలి అంతర్జాతీయ శాంతిభద్రతలను కాపాడుటకు అయిక్యరాజ్య సమితియొక్క భవిష్యత్తు కూడా యీ పోరాటము మనము సాగించుటను బట్టియుండును కొరియాయుద్ధములో అయిక్యరాజ్యసమితిని కాపాడుటకే పోరాడుచున్నాము మనము పోరాటమునకు తయారయ్యేవరకు మన మిత్రరాజ్యాలను పోరాడవలసినదిగా కోరజాలము యుద్ధం ప్రారంభమైనమ్మట మన సైనికులను తీర్చియ తుచేయుటకు ప్రారంభింపజాలము కనుక యిప్పటినుంచీ మనము యుద్ధసన్నద్ధులం కావాలి

అభివృద్ధి పథకాలకు సామాన్యప్రజల తోడ్పాటు

పెట్టుబడిదారులకు ఎన్ వి గాడ్గిల్‌గారి హెచ్చరిక

పూనా, మే 20 భారతప్రభుత్వ పర్యాటకశాఖామంత్రి ఎన్ వి గాడ్గిలుగారు నిన్న రాత్రి యిక్కడ ఉపన్యసిస్తూ పెట్టుబడిదారులు సహకరించనంత మాత్రాన, ప్రభుత్వంయొక్క అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవని హెచ్చరిక చేశారు

"దేశ పుణోభివృద్ధికి ప్రభుత్వం చేసిన పథకాలకు పెట్టుబడిదారులు తగినంతగా ముందుకు యివ్వకపోవటం శోచనీయం అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకై ప్రజాస్వామ్యం మీద పన్నుభారం పెంచవలసి వస్తోంది కాని ప్రజలు ఇంత మేరకు అసంతృప్తి చెందకూడదు కారణం, ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజాసామాన్యం జాగురూకతతో ప్రభుత్వం తలపెట్టింది పెట్టుబడిదారులు సహకరించకపోతే ప్రజాసామాన్యం సహకారంతోనే ప్రభుత్వం తన పని చేసుకుపోతుంది, వివిధ రంగాలలోను ప్రభుత్వం పారిశ్రామికులతో పోటీకిదిగి చివరికి పెట్టుబడిదారులకు దేశంలో స్థానమే లేకుండాపోయే దుర్గతి పట్టవచ్చు కనుక తమకుంచి ఆలోచించుకొని అయినా పెట్టుబడిదారులు ప్రభుత్వంతో సహకరింపగలరని ఆశిస్తున్నాను

ఇంకో 10 ఏళ్లలో అభివృద్ధి ప్రాజెక్టులు అన్నీ ఫలించి దేశం బిక్యరాజ్యసామ్రాజ్యాలతో తులతూగుచుండవలసినదే సందేహం లేదు.

మౌలానా అజాద్ లండను ప్రయాణం

బొంబాయి, మే 19 ఇండియా ప్రభుత్వ విద్యాశాఖామంత్రి యగు మౌలానా అబుల్ కలాం అజాదుగారు నేటి సాయంకాలము సమావేశమయిన లండనుకు ప్రయాణమై వెళ్లిరి వారివెంట వారి జాయంటు కార్యదర్శి యగు ప్రొఫెసరు హుమయూను కబీరుగారు కలరు మౌలానా అజాదుగారు 3 మాసములవరకు ఇంగ్లండులోను, ఐరోపా ఖండములోను మధ్యప్రాచ్యములోను పర్యటనము చేస్తారు

కాంగ్రెసులో చీలికలు ఏర్పడకుండా కక్షురు తమంతంతైనను గట్టి ప్రయత్నములు జరుగగలవనే ఆశ తమకు కలదని అబుల్ కలాం అజాదుగారు నేడు అన్నారు ఆ కాంగ్రెసు కమిటీ ప్రత్యేక సమావేశమొకటి ముందుకొరకై జరుపవలెనని ప్రయత్నములు జరుగుచున్నవి ఈ ప్రయత్నం దివ్యంగా కంది చిరకాలముగా కాంగ్రెసులో చేరి కాని ప్రతిపాగౌరవములకై పాటుపడిన కాంగ్రెసు నాయకులు తమకుగల చిక్కులను నివేదించవలెను భారతీయులకు గల సమస్యల విశేషము వల్లనే యీచిక్కులు కలిగి పోగలవని నేను యెంతమాత్రమున్నాను దేశంలోని ఆహారధాన్యాల కొరత అతిదారుణంగా లేకపోయినప్పటికీ, తాజాగా పరిస్థితి ప్రజల మనస్సులను మాత్రము పీడిస్తుంది ప్రభుత్వానికి ప్రజలకు పరిపూర్ణ సహకారం ఉన్నట్లయితే తగినశాంతి త్రోవలలో ప్రజలను విడిపించి లాభాలు తీసికోకూడదని ప్రతివారు ప్రతిజ్ఞ వహిస్తే యీ సమస్యలు తొలగిపోతుంది అని అబుల్ కలాం అజాదుగారు అన్నారు.

అగ్నేయాసియా రక్షణ విధానం

సింగపూరు చర్చలలో బ్రిటన్ అమెరికా ఫ్రాన్సుల ఏకీభావం

సింగపూర్, మే 19 అగ్నేయ ఆసియా రక్షణలో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు ఏవిధమైన సైనిక తంత్రాంశాన్ని అవలంబించనున్నదో నిర్ధేశిస్తూ ఈ మూడు దేశాల సైనికాధికారులు ఈవేళ రాత్రి ఒక నివేదిక తయారు చేశారు, నివేదికమీద బ్రిటన్ తరఫున పర్సీజాన్ హార్డింజ్, అమెరికా తరఫున వైస్ జనరల్ ఏ డిస్ట్రిబుల్, ఫ్రాన్సు తరఫున జనరల్ డి లాత్రడిటాసిని సంతకాలు చేశారు

జరిగిన నిర్ణయాలన్నీ కూడా ఏకగ్రీవంగానే జరిగాయనీ, తర్వాత రాజకీయ విషయాలమీదకాక అత్యంత మూర్తిగా మిలిటరీ సమస్యలమీదనే జడిపాయనీ సమావేశాంతాన ప్రకటించబడినది

మిలిటరీనిపుణులు చేసిన ఈ సిఫార్సులను ఆయాదేశాల ప్రభుత్వాలు యింకా ఆమోదించవలసి వుంది

వెనుకబడిన దేశాల ఆర్థికాభివృద్ధి

సమితి సంఘాల పరిశీలన

లేక్‌సక్సెస్, మే 20 బిక్యరాజ్యసమితికి చెందిన రెండు సంఘాలు ఈ వారంలో ఇక్కడ సమావేశాలు జరిపి వెనుకబడిన దేశాల సమస్యలను, వాటి పరిష్కారానికి వలసిన సాధన సంపదలను పరిశీలించినవి

వెనుకబడిన దేశాలలోని ప్రజల ఆదాయాన్ని పాలుకు నూటికి రెండు వంతులు పెంచే నిమిత్తం అయిదుసూరు నిపుణులు చేసిన సూచనలను సమితి ఆర్థికాభివృద్ధి సంఘం పరిశీలించినది ఈలక్ష్యం సాధించడానికి ప్రపంచ దేశాలన్నీ పాలుకు వెచ్చించే 1900 కోట్ల డాలర్ల పెట్టుబడి పెట్టవలసి ఉంటుందని ఆ నిపుణులు అంచనా వేశారు దానిలో 1 800 కోట్ల డాలర్లను వెనుకబడిన దేశాలు కాక తతిమ్మా దేశాలు తీయవలసి ఉంటుందట.

ఆసూచన అన్నిటిపై మూడు రోజుల పాటు చర్చించిన తరువాత, ఆర్థికాభివృద్ధి సంఘం "వెనుక పడిన దేశాల కార్యాచరణ"కు ప్రతిపాదించ బడిన పథకాన్ని పరిశీలించడం ప్రారంభించినది ఈ సంఘం ఆయా దేశాల ఆర్థికాభివృద్ధికి వలసిన పెట్టుబడిపైనే ప్రధానంగా చర్చలు జరుపుతుందని తెలుస్తున్నది

"వెనుకపడిన దేశాల కార్యాచరణ"కు ఆ నిపుణులు ఈ క్రింది సూచనలు చేశారు - ప్రజలందరికీ సమానావకాశాలు కల్పించడము భూమి సంస్కరణలు ప్రవేశ పెట్టడము జాతి మత వర్గభేదాలు తొలగించడము ప్రజాభివృద్ధికి విద్యాభివృద్ధికి దోహదమిచ్చే సమ్మిళిత విధానం ప్రవేశ పెట్టడము

ఆయా దేశాల ప్రభుత్వాలు కొన్ని కార్యక్రమాలను, వాటిని అమలుపరచే కాలపరిమితిని నిర్ణయించేటట్లు చేయాలని మాక్డెర్మాట్ ఇకెకియల్ ప్రతిపాదించారు

గౌరవప్రదమైనపరతులపై కొరియా యుద్ధసమాప్తికిఅమెరిక

పర్షియాకు బ్రిటన్ తీవ్ర హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ఆంగ్లో-ఇరానియన్ నూనె సంస్థకు చెందిన బ్రిటిష్ సాంకేతిక నిపుణులను పర్షియా నుండి వెడలగొడిపినట్లయితే, వారి స్థానాలలో పనిచేయడానికి అమెరికన్ నిపుణులెవరూ లభ్యంకారని అమెరికా విదేశాంగశాఖ గత రాత్రి ప్రకటించినది -

విదేశాంగశాఖ ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది "ఈ తగాదా పరిష్కార ప్రయత్నంలో బ్రిటన్ చేసిన ప్రతిపాదనలలో దేనినీ అమెరికా తోసిపుచ్చలేదు నిరాకరించనూలేదు. పర్షియాతో రాయబారాలు జరిపి వివాదం పరిష్కరించుకోవాలని బ్రిటన్ అభిలషిస్తున్నట్లు ఈ ప్రతిపాదనలవల్ల వ్యక్తమౌతున్నది ఇది అమెరికాకు సంతోషకరంగా ఉన్నది

"పర్షియా ప్రజలు రాయబారాల ద్వారా తమ లక్ష్యాలు సాధించుకోవడం జాతీయమని ఇది అత్యంత ప్రధానమైన విషయమని అమెరికా లోగడ ప్రకటించినది బ్రిటిష్ నూనె సంస్థను రద్దుచేయడం ద్వారా పర్షియా ప్రజలకు ఎక్కువ ప్రయోజనాలు చేకూరవు

"ఈతగాదా బ్రిటన్ పర్షియాలకే కాక ప్రపంచమంతటికీ సంబంధించినది రాయబారుల ద్వారా ఈతగాదాను పరిష్కరించుకొనడమే ఆ ఉభయదేశాలకు క్షేమకరం అట్టి పరిష్కార వల్ల ఉభయ పక్షాలకు విశేషమైన ప్రయోజనం చేకూరుతుంది "

పరిషియాకు రష్యను సేనల సహాయం?

లండను, మే 20: "సండే డెస్పాచ్" అను బ్రిటిష్ పత్రిక కొలూసు రాజకీయ విలేఖరి పేరు యీక్రింది రీతిగా ఆ పత్రికకు వ్రాసెను

పరిషియాలో అబదాను ప్రాంతమందు ఉన్నటువంటి బ్రిటిష్ కిరసనాయిలు గనుల సంరక్షణార్థము అచటకు బ్రిటిషు సేనలు పంపబడే యెడల పరిషియా ప్రభుత్వమునకు సహాయముగా రష్యను సేనలను పంపించెదనని రష్యను ప్రభుత్వము వాగ్దానము చేసినదనియు యీ వాగ్దానమును పరిషియా ప్రభుత్వము ఆతీగ్రకరించినదనియు తెలియుచున్నది రష్యను సేనలు అప్పుడే పరిషియా ఉత్తర ప్రాంతములో సిద్ధముగా ఉంచబడినవి

ఈ వార్త ఎంతవరకు నిజమో యితర విధములుగా రూఢికాలేదు

రేడియో

మే 22 మంగళవారం

మద్రాసు

ఉ 7-0 తెలుగువారి 7-15 మద్రాసు (ఎ) వరకు 7-30 మద్రాసువారి 8-0 అంగ్లమువారి

మ 1-0 మద్రాసు (ఎ) వరకు 1-30 అంగ్లమువారి 1-40 హిందీలో వారి 1-50 తెలుగువారి 4-0 చిత్ర వాణి (ఎ) లైలామజ్నూ గుణను తరికక జీవితకథ వ్యక్తిపేరు పోకల అర్జాక్ శాయి. దుకాని కాకర్ పాటి 5-30 రవి వారి వక్తృత్వాలు మయిలిన్ 6-0 అంగమువారి వారి 6-10 పాండిత్యప్రకటనలు వారివర 6-30 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామముల కార్యక్రమము వ్యవసాయగోష్ఠి వివిధ భక్తిగీతము విశేషరేడియో ప్రకటనలు తరచు వారివర 7-0 తెలుగువారి 7-15 గ్రామముల కార్యక్రమము. కబీర్ భజనావళి 7 30 సంగీతము 7 45 ఎస్ అబ్బాసరైనాయకర్ 8-0 ఎస్. పేరమమూర్తి 8-30 వరదాచార్ వక్తృత్వరాయణ మయిలిన్ 9-0 అంగ్లమువారి 9 15 ఎస్. అబ్బాస రైనాయకర్ 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ 7-0 హిందీగీతము 7 15 తమిళమువారి 7-30 ఎస్ కళ్యాణరామన్ 8 0 అంగ్లమువారి

మ 12 30 అలిఖాన్ కృష్ణమూర్తి 1-0 మహిళా మండలి రాణీ-యోగగీతము ప్రజంత పాపత్యము వనువరిత్ర ప్రవగము కె సీతాదేవి సారంగి వాద్యము రుద్రము. అలిఖ 1 30 అంగ్లమువారి 1 40 హిందీలో వారి 1 50 పిలి సంగీతం (ఎ) కె బి సుందరాంబాళ్ ఎస్. వరోజిని కె ఎస్ సెగల్ 2-0 తమిళమువారి 2 10 హిందీపాటము (తమిళమున) 2 30 గానము జి (ఎ). 4-0 మద్రాసు (ఎ) వరకు 4.30 పాశ్చాత్య సంగీతం (ఎ)

సా 5-30 చుడుక్కొలై ఎస్ కుప్పైవయలిన్ 6-0 అంగ్లమువారి 6 10 పాండిత్యప్రకటనలు వారివరము వాద్యము (అంగమున) 6 20 జి ఎస్ ఎస్ మణిభాగవతర్ 7-0 తిరుగానం (ఎ) మీరా మత్రి హిందీ విరాలు వసిలాలక్ష్మి 7-15 తమిళమువారి 7-30 తిరువేద నివరణం (తమిళమున వలనచిత్ర పటిక) 7-45 కివలార్ మీనాక్షిసుందర పిళ్ళై పిసేరు లాయమ్మ వయిలిన్ సాంపూర్ కె కు తామణి వ్యాఖ్యగ 9-0 అంగమువారి 9 15 హిందీపాటము 9 30 మదరాసు (ఎ) వరకు 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ 7 0 తెలుగువారి 7 15 ఉదయగానము (ఎ) 7 30 మద్రాసు (ఎ) వరకు

మ 12 0 వార్తలు కార్యక్రమము 12 30 మద్రాసు (ఎ) వరకు 1-0 గీతమాలిక (ఎ) 1 30 మద్రాసు (ఎ) వరకు 1-40 పిలి వగీత (ఎ) 1-50 తెలుగువారి 2-0 పారి గిలి యువిద్యాసురు 2-10 హిందీపాటము 2-30 మద్రాసు (ఎ) వరకు 4 0 కె ఆర్ అబుల్ముజీద్ 4-30 మద్రాసు (ఎ) వరకు

సా 5-30 జదరాసు (ఎ) వరకు 6 20 పాయ సంగీతం (ఎ) 6-30 గ్రామముల కార్యక్రమము వ్యవసాయగోష్ఠి వివిధ-భక్తిగీతము విశేషరేడియో ప్రకటనలు తరచు వారివరము 7-0 తెలుగువారి 7-15 గ్రామముల కార్యక్రమము కబీర్ భజనావళి 7-30 చలనచిత్రమీడి ఏ ఆర్ రామచంద్రరావు 7-45 మద్రాసు (ఎ) వరకు 9-15 పోర్టుమంది తమిళమున సంగీత రూపకము రచన — సురభి 9-30 శక్తివిజయము కథ కాంతేవము—కె వి రుద్రమగిరికుమార్ 10-30 ముగింపు

హైదరాబాద్

ఉ 7-0 తెలుగువారి 7-15 నేటికార్యక్రమ సమీక్ష (హిందీలో) 7-20 కె వరలక్ష్మి 7-50 గానామృత (ఎ) 8-0 అంగ్లమువారి 8-15 వగీత ప్రవేశకుల కార్యక్రమము 8-30 శాస్త్రీయ గీత కారాలాపు గరగగ కర్ 8-50 మణిలాల్ అబుల్ గఫార్ ఖాన్ 9-0 ఉరూలో వారి

మ 12 30 రజనీమాలా (ఎ) 12-50 మహారాష్ట్ర 1 మున వారి 1-0 మహారాష్ట్ర (ఎ) 1-10 కథ ము(ఎ) 1-30అంగ్లమువారి 1-40 పిలి (ఎ) 1-50 తెలుగువారి

సా 5-30 మహారాష్ట్రమున కార్యక్రమము 6-0 అంగమువారి 6-10 పాండిత్యప్రకటనలు 6-20 శాస్త్రీయ గీతము శారదాకాస్ గరగ కర్ 6-45 గ్రామముల కథ 7-0 తెలుగువారి 7-15 గ్రామము 7-45 కప్పరకుమువారి 8-0 ఉరూలో వారి 8-15 నేటి హైదరాబాదు గ్రామము వాయలీన ప్రవగ 8 30 శాస్త్రీయ సంగీతము 9-0 అంగమువారి 9-15 హిందీలో వారి 9-30 తగువు 4 నాటిక రచన మనిమాతృత్వ వరవి పోరావు 9 55 తాపీధర్మారావు—విశేష కార్యక్రమము 10-30 ముగింపు.

'ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెసే శరణ్యం'

కాకాని పేట బాపయ్యగారల ఉద్బోధ

జగ్గయ్యపేట, మే 19 మొన్న పాయంకాలం స్థానిక సర్వతీ సినీమాహాలులో, ముదిగేని సూర్యనారాయణగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో పశ్చిమకృష్ణా కాంగ్రెస్ అధ్యక్షుడు పేట బాపయ్య కృష్ణా జిల్లా బోర్డు అధ్యక్షుడు కాకాని వెంకటరత్నం గారలు ఉపన్యసిస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లో దేశసమస్యలను కాంగ్రెస్ తప్ప మరే యితర రాజకీయ పార్టీగూడా పరిష్కరింప జాలదని అన్నారు కాంగ్రెసునుండి విడిపోయి, ప్రజాపార్టీని స్థాపించిన రంగా ప్రకాశంగార్లను తిరిగి కాంగ్రెస్‌కు రప్పించుటకు మనమంతా ప్రయత్నం చేయాలని చెప్పారు

"ఇతర జిల్లాల్లో మాదిరిగానే మనజిల్లాలో, గ్రామ కాంగ్రెస్ పంచాయతీల లాగాయితూ జిల్లా కాంగ్రెస్ వరకూ ఒకే పరియల చేతుల్లో కాంగ్రెస్ ఉన్నది కాబట్టి మీరంతా మమ్మల్ని బలపర్చాలి అని విజ్ఞప్తి చేశారు

ప్రోగ్రెసివ్ కాంగ్రెస్ అనే పేరుతో ఉన్న మంత్రివర్గపుపార్టీ మీరు ఒకటేనా అని అడుగగా రాష్ట్ర కాంగ్రెస్ వారి చేతుల్లో ఉన్నది మేము తప్పు చేసినపుడు శిక్షించే అధికారం వారి కున్నదనిని కాంగ్రెస్ అని చెప్పకుండా యిదివరకు మాదిరే రెండువర్గము అన్నవి చేసిని అనుసరించాలో తెలియకుండా ఉన్నది అని అడుగగా మీకు ఎవరు సహాయముచేయుదురో వారితో దోడ్పడండి అని సమాధానమిచ్చారు

గుంటూరు జిల్లాలోని పులిచింతవద్ద ప్రాజెక్టుకట్టిన, కృష్ణా గుంటూరు జిల్లాలలో 10 అడుగుల యత్రమునకు సాగు గాకలదు, కాబట్టి ప్రాజెక్టును వెంటనే కట్టించవలెనని, బూదవాడ, రామన్నపేట వగైరా అడవులలో, అక్రమణచేసి సాగు చేయుచున్న వారిని తొలగించరాదనియు, ముప్పాళ్ల అడవి, రావులపాడు చింతలపాడు మొదలగు గ్రామాలలో హరిజనులకు గృహ నీటి వసతులు యేర్పాటుచేయాలని, సహకార సంస్థలద్వారా, వాకలేకుండా దుకాణములు యేర్పాటు చేయాలని సభలో తీర్మానాలు చేశారు ఈ తీర్మానాలను సందిగామ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకటన పెట్టగా ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి చేపాల ఖుచ్చిరామచంద్రశెట్టిగారి వందనములతో సభ ముగిసెను

పండాయితీ పక్షులసభ

సందిగాము, మే 19: సందిగాము తాలూకా కాంగ్రెస్ వారి యాజమాన్యమున స్థానిక పరస్వతీ సినీమా హాలులో, ముత్తినేని వాగయ్యగారి అధ్యక్షతన పండాయితీ సభ్యుల, సేవకుల సభ జరిగినది పేట బాపయ్య కాకాని వెంకటరత్నంగార్లు కాంగ్రెస్ సంస్థనుగురించి ఉపన్యసించిరి దమ్మలపాటి వెంకటప్పయ్యగారి వందనములతో సభ ముగిసెను

సంపాదకునకు లేఖలు

బట్టల సోడాకు కరువు

ఆర్యా మా నర్సాపురం తాలూకాలో చాకలిసోడాకు కరువై పోయి రజకులమైన మాకు వృత్తికి విపరీతమైన ఆటంక మేర్పడినది తొమ్మిదణాల ఖరీదుచేయు సోడాను దొంగచాటుగా మూడేసి రూపాయలకు అమ్ముచున్నారట మా వృత్తికి మూలాధారమైన ఈ వస్తువును చాలినంతగా సరఫరా చేయించమని బాధ్యులైనవారిని వేడుచున్నాము

లంక పేరయ్య రజకసేవాసంఘ కార్యదర్శి

* * *

మైదాపిండికి కరువు

ఆర్యా శ్యామధిగ్రస్తులు, పసిపిల్లలు మొదలయినవారికి ముఖ్యఆహారమైన బిస్కట్లు తయారికి మైదాపిండి మాకు అరుదులభంగా దొరుకుటలేదు ప్రభుత్వమువారు తగు శ్రద్ధ వహించి పడిపోయినవారి ఆపన్నకర దృశ్యములు తొలగింప వేడుచున్నాము

భీమవరం నిమ్మగడ్డ వెంకటసుబ్బారావు

* * *

భీమవరంలో పందులబాధ

ఆర్యా, మా పూరిలో ఏవిధిలో చూచిన పందులు మందలు మందలుగా విహరించుచున్నవి పురపాలక సంఘమువారు తగు శ్రద్ధ వహించి పడిపోయినవారి ఆపన్నకర దృశ్యములు తొలగింప వేడుచున్నాము

భీమవరం నిమ్మగడ్డ వెంకటసుబ్బారావు

* * *

తమ్మిలేరు ప్రాజెక్టు

ఆర్యా తిరువూరు తాలూకాలోని కోట పాడువద్ద తమ్మిలేరుపై రు 1 లక్ష 50 వేల వ్యయముతో ప్రాజెక్టు నిర్మించినచో 6 వేల ఎకరముల భూమి సాగుక్రిందికి రాగలదు అధికారులోత్పత్తికి ఉపకరించు ఈ ప్రాజెక్టును ప్రభుత్వము నిర్మ ప చేయ వేడుచున్నాను

మాజీపీడు కళుగర సత్యనారాయణ

* * *

ఆంధ్రా మెట్రిక్ - సెప్టెంబరు పరీక్ష

ఆర్యా ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు ఒక్క మెట్రిక్యులేషన్ పరీక్షలుగాక మిగిలిన అన్ని పరీక్షలను సెప్టెంబరులో రెండోసారి జరుపుచున్నారు మేనాటికా విద్యార్థులు హాజరగు ఈ మెట్రిక్ పరీక్షలుమాత్రమూ సెప్టెంబరులో జరిపింప వేడుచున్నాను

గుంటూరు చతుర్వేదుల మల్లికార్జునరావు

గ్రాంటు స్కూళ్ల ఉపాధ్యాయుల దుస్థితి

ఆర్యా గ్రాంటు స్కూళ్ల ఉపాధ్యాయులకు ప్రతినెలా గ్రాంటులు యిచ్చునట్లు ప్రభుత్వమువారు ఏర్పాటుచేసి వున్నప్పటికిని ఒక మాసపు గ్రాంటు అందులోగా 4, 5 మాసములు గడచి పోవుచున్నవి ఈ కరవు రోజులలో ఉపాధ్యాయులు పడరానిపాట్లు పడుచున్నారు ప్రభుత్వమువారు మనియార్డర్ ద్వారాగాక బిల్లులద్వారా ప్రతినెలా 15 వ తేదీలోగా గ్రాంటులు అందునట్లు కట్టుబిట్టు చేయ ప్రార్థన ఒక ఉపాధ్యాయుడు కొరిరి

అధ్యర్థులు కట్టవలసిన ధరావతులు

ప్రజాప్రాతినిధ్యం బిల్లులో మరికొన్ని క్లాజులకు వార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, మే 19 ప్రజాప్రాతినిధ్యపు (సంబరు 2) బిల్లుమీద పార్లమెంటు సమావేశం మళ్లీ చర్చ సాగించింది పోలింగు ఆఫీసర్ల నియామకం వామినేషన్ కేంద్రాలు, వామినేషన్ దరఖాస్తులు బాధుల చేయుటం మొదలైన విషయాలకు సంబంధించిన క్లాజులు-24 వ క్లాజు మొదలుకొని 30 వ క్లాజు దాకా అన్నీ చర్చ లేకుండానే ఆమోదించబడినవి ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థులతో ఏ మాత్రం సంబంధం వున్నా ఎవరి అలాంటివారిని పోలింగు ఆఫీసర్లుగా నియమించేది లేదని అంబేద్కర్ గారు హామీ యిచ్చారు

31 వ క్లాజు చర్చకు వచ్చినప్పుడు షెడ్యూల్లు తిరగటులకు చెందిన అభ్యర్థులు తాము ఘనాన తిరగటికి చెందినట్లు అధికార్ల వద్ద సర్టిఫికెట్లు పొంది వాటిని ఎన్నికల ఉద్యోగుల ముందు దాఖలు చేయవలసి వుంటుందని ఈనిబంధన షెడ్యూల్డుతెగలవారిని ఇబ్బంది పెట్టడానికిగాక వారి యోగక్షేమాలను కాపాడటానికి పుట్టించబడిందనీ, అంబేద్కర్ గారు అన్నారు పార్లమెంటుకు అభ్యర్థులుగా నిలిచేవారు 500 రూ రాష్ట్ర శాసనసభకు అభ్యర్థులుగా నిలిచేవారు 250 రూ ధరావతు కట్టాలని, 33 వ క్లాజులో నిర్ణయించబడింది

ఈ ధరావతు మొత్తాలను తగ్గించాలంటూ కొందరు సభ్యులు సవరణలు ప్రతిపాదించగా, వాటిని న్యాయశాఖామంత్రి స్వీకరించలేదు క్లాజు చివరికి స్వల్పమైన సవరణ మార్పుతో యథాతథంగానే ఆమోదించబడింది వామినేషన్ దరఖాస్తులు గడువు, వామినేషన్ పత్రాల పరిశీలనకు స్థలకాలనిర్ణయం ఈ విషయాలకు సంబంధించిన 33 వ క్లాజు కూడా చర్చ లేకుండానే ఆమోదించబడింది వామినేషన్ దరఖాస్తుల పరిశీలనకు సంబంధించిన 34 వ క్లాజుకు పండిట్ హృదయనాథ్ కుంజ్రూ గారు ఒక సవరణ ప్రతిపాదించగా సభికులు దానిని ఆమోదించారు

అల్లర్లు జరగటం లాంటి అనివార్యకారణాలేవో వచ్చినపుడే తప్ప వామినేషన్ కాగితాల పరిశీలన నిర్ణీతదినాన్ని జరిగిపోవాలని ఆయన సవరణ నిర్దేశిస్తున్నది

రాజ్యాంగ సవరణచట్టం కాంగ్రెసు పార్టీ చర్చ

ఢిల్లీ మే 19 ఇండియా పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ సభ్యుల నేటి పాయంకాలము సమావేశమై రాజ్యాంగ సవరణచట్టములోని మూడు ముఖ్య సవరణలను చర్చించిరి జాతీయోత్పత్తిమును అరికట్టుటకై చట్టములను పార్లమెంటు శాసింపగలుటకు రాజ్యాంగచట్టములోని 19 (2) నిబంధన సవరింపబడింది ఈ సవరణ కూడదనియు ఉపసంహరించవలెననియు దేశబంధు గుప్తజాతీయ తీర్మానమును ప్రతిపాదించిరి యీ తీర్మానము పార్టీ మీటింగులో ఓడిపోయెను ఆయన తీర్మానానికి అనుకూలముగా తొమ్మిదు సభ్యులు మాత్రమే ఓట్లు యిచ్చిరి

ఉద్యోగుల విషయములోను శాసనములలో విద్యార్థులను చేర్చుటకు విషయములోను మద్రాసు ప్రభుత్వము నిర్ణయించిన కుల మత పక్షపాత తీర్మానములు అక్రమమని గురు ప్రేమ్ కోర్టు యిచ్చిన తీర్పులకు ప్రతిబంధకము లేకుండునట్లుగా రాజ్యాంగ చట్టములోని 29 (2) నిబంధనకు ఇతరనిబంధనలను కలిపి సవరించవలెనని కొందరుసభ్యులుకూచించిరి ఈ విషయమై చర్చజరిగింది కాని నిర్ణయ మేమీజరుగలేదు

ఆయా రాష్ట్రప్రభుత్వములు శాసించిన జమీందారీ రద్దుచట్టములు చెల్లకూడదని న్యాయస్థానములిచ్చిన తీర్పులు ఆ చట్టములను బాధించకుండా ఆ చట్టములను రక్షించుటకై రాజ్యాంగచట్టములోని 31 (2) నిబంధనకు సవరణచేయబడెను కాని యిక్కడుండు ఏవైనా జమీందారీ రద్దుచట్టములు ఏ రాష్ట్రములో నైనను శాసింపబడినయెడల ఆ చట్టము పట్ల ఇండియా ప్రభుత్వాధ్యక్షుని అనుమతి ఇవ్వబడిన అనంతరమూ మాత్రమే దానిని రాజ్యాంగ సవరణద్వారా రక్షింపవలసి వస్తే రక్షింపవలెనని పార్టీమీటింగులో వాదించబడెను ఈ పార్టీమీటింగు బుధవారసోమవారం కూడా సమావేశంకావచ్చును

రాష్ట్ర సాధనకై విజ్ఞప్తులు

పలపే కార్యక్రమం

గుంటూరు, మే 16 ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి సుళ్లపల్లి పున్నయ్య శాస్త్రిగారిలా ప్రకటిస్తున్నారు

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను గురించి తెలుపుచూ, కేంద్ర ప్రభుత్వానికి, ఆంధ్ర ప్రజల తరఫున లక్షలాది విజ్ఞప్తులు పంపించుట, రాష్ట్రసాధనకు గుంటూరు ఆంధ్రమహాసభ తూచించిన ప్రణాళికలో ముఖ్యాంశము ఇప్పుడు విజ్ఞప్తిముసాయిదా పారములు అచ్చయి మహాసభ కార్యాలయములో తయారుగా నున్నవి ఆయా రాజకీయపార్టీలన్నీ తమతమ ఎన్నికల ప్రణాళికలను ప్రచురిస్తున్నవి కాంగ్రెసు కూడా త్వరలోనే ఎన్నికల ప్రణాళిక ప్రకటించనున్నది ఈలోగా యీ విజ్ఞప్తులు పంపే కార్యక్రమం జయప్రదంగా జరిగే యెడల కాపాధారక రాష్ట్రాల నిర్మాణం విషయమునుపై రాజకీయ పక్షాలు తగు అక్రమత్తిని వదలి జాగరూకత వహించునట్లు చేయగలదగుతాము కాబట్టి ఆంధ్రమహాజనులు యీ విజ్ఞప్తుల కార్యక్రమము జయప్రదం చేయాలని కోరుచున్నాము"

పుత్తూరు తాలూకా రాజకీయ సభ

పుత్తూరు, మే 19 ఈ తాలూకా పంచాయతీ సభ్యులు, పలుకుబడి గల ప్రముఖులు యీ 14 వ తేదీన వికట నారసి మహాజనులంగారి అధ్యక్షతన సమావేశ మైనారు ఇక ముందు జరుగవలసిన అన్ని రాజకీయ కార్యక్రమములను తాలూకా రాజకీయ సంఘము ద్వారానే జరుపుకొనుటకు నిర్ణయించు

నాల్గు అగ్రరాజ్యాల డిప్యూటీల చర్చలు

రష్యా కొత్త ప్రతిపాదన

పారిస్ మే 19 అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు ప్రతినిధుల సమావేశంలో రష్యా ఈ వేళ ఒక కొత్త ప్రతిపాదన చేసింది, జర్మనీని నిస్సైనికం చేయాలన్న అంశాన్ని చర్చనీయాంశ ప్రణాళిక ఉపోద్ఘాతంలోనూ అంతర్జాతీయ సైమ్యమ్య హామీలుగా పేర్కొనబడిన అంశాల జాబితాలో ఆయుధాలతగ్గింపు కు సంబంధించిన అంశం తరవాత ఈ రెండు చోట్లకూడ చేర్చవచ్చునని రష్యన్ ప్రతినిధి ప్రతిపాదించాడు ఈ ప్రతిపాదన వల్ల ఈ విషయంమీద ఉభయ పక్షాలకు రాజీ పడదలచవచ్చునని తోస్తున్నది క్రయం విషయంలో అంగీకారం కుదరని కొన్ని అంశాలను ప్రణాళికలో చేర్చడానికి ప్రతినిధులు నిశ్చయించారు

ఇక మిగిలిపోయిన అంశాలన్నా ఏవంటే-ఒకటి, ఉత్తర అట్లాంటిక్ ఒప్పందక విషయం ప్రణాళికలో చేర్చాలా లేదా?

రెండు చర్చనీయాంశాల వరస బ్రిటిష్ ప్రతినిధి జేవిన్ విదేశాంగ కార్యాలయంలో ఎంప్రతిపాదనటానికి ఈ వేళ లండన్ వెళ్లాడు, ఆయన పారిస్‌కు మళ్లీ సోమవారంనాడు వస్తాడు

కొరియా యుద్ధంలో సమితి సేనల ప్రతిఘటన

అమెరికా సైన్య కేంద్రకార్యాలయం (కొరియా) మే 20 కొరియాలోని యుద్ధరంగములో ఆ రోజు సైనికమ్యూనిస్టు సైన్యాలు జరిపిన ప్రయోగాండమైన దాడులను సర్వరాజ్య సమితిబలాలు ఈరోజున విజయవంతంగా ప్రతిఘటించినవి తూర్పు రంగంలో కమ్యూనిస్టు సైనికులు పెద్దఎత్తి తగ్గినది

ఇంతవరకు కమ్యూనిస్టుల దాడిని ప్రతిఘటిస్తూవచ్చిన సమితిసైనికులు మూడవ రక్షణరేఖ నిర్మించారు కొత్త సైన్యదళాలు కమ్యూనిస్టులపై ఎదురుదాడులు జరిగించినవి

ఇంచేనూచీ ముఖంవద్ద కమ్యూనిస్టు సైన్యాలచక్ర బంధంనుండి తప్పించుకొనడానికి ప్రయత్నిస్తున్న క్రేంచి, ఉచ్చి సైనికులు, న్యూజీలాండు శికిష్మీదళాలు కమ్యూనిస్టులతో కాపాకాపీ పోరాడి, వారిని వెనుకకు తరిమిరి

సైనా సైన్యాలకు గత కొలది దినాలలో విశేషమైన నష్టాలు సంభవించినట్లు వార్తలు వస్తున్నవి

హాంగ్యోరంగంలో మహా ప్రచండమైన పోరాటం జరిగినది

పుంగ్నామి ప్రాంతంలో దక్షిణకొరియనులు కమ్యూనిస్టుల దాడిని నిరోధించారు

కమ్యూనిస్టుల ఎత్తు

పూచాకాయిని లోయలో ఉన్న అమెరికన్ సైనికులకు విన్న ఉదయం ఒక చిత్రమైన దృశ్యం కనుపించినది ఒక అరణ్యమే కారిచైపు కదలి వస్తున్నట్లు వారికి కనబడినది సైనా కమ్యూనిస్టు సైనికులు చెట్లు చేతపట్టుకుని అమెరికన్ సైనిక స్థావరాల వైపు పురోగమనం ప్రారంభించారు

కాని వారిఎత్తు సఫలం కాలేదు

కరాచీలో మేజర్ జనరల్ నాజిర్ అహ్మద్ అరెస్టు

పాకిస్తాన్ కుట్రకేసులో ఆరోపణ

కరాచీ, మే 20 రావల్పిండి కుట్రకేసు సందర్భంలో పాకిస్తాన్ పదాతి బలానికి చెందిన మేజర్ జనరల్ నాజిర్ అహ్మద్‌ను అరెస్టుచేసినట్లు పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ప్రకటించినది

గ్రేట్ బ్రిటన్‌లో శిక్షణపొంది, కొలది రోజులక్రిందట ఇక్కడికి తిరిగివచ్చిన మేజర్ జనరల్ అహ్మద్‌ను కరాచీలో నేటి ఉదయం అరెస్టు చేశారు ఆయనను బాహోర్ పంపినట్లు, కుట్రకేసుపై విచారణ జరిపే ప్రత్యేక న్యాయస్థానంలో ఆయనను హాజర్ పరచటం జరుగుతుందని ప్రభుత్వప్రకటనలో ఉన్నది

తుపట్రకేసు సందర్భంలో ఇంతవరకు అరెస్టు అయిన వారిసంఖ్య 15

పాకిస్తాను కుట్రకేసులో ప్రముఖ కమ్యూనిస్టు అరెస్టు

లాహోరు, మే 19 పాకిస్తానులో రావల్పిండియందు జరిగిన కుట్ర సందర్భములో ఒక ప్రముఖ కమ్యూనిస్టు ప్రచారకుడున్నూ అభ్యుదయ రచయితయున్నూ అగు సజ్జాద్ జహీర్‌ను అనుపటేను అరెస్టు చేయబడినవని లాహోరులోని పాకిస్తాను సైన్యపత్రిక ప్రకటించెను ఈ కుట్ర కేసులోని ముద్దాయియగు పాకిస్తాను సైన్యపత్రిక మాజీ సంపాదకుడుగాను సైన్య అవమర్దకుడుగాను తరవుగ మాంటుగామెరీ నుండి వచ్చిన మేజరు షాఅలీ అను అయిరువచ్చి వాదించును

ట్రిపోలిలో బాంబు పేలుడు

సిరినైకో అమీర్‌పై హత్యాప్రయత్నం?

ట్రిపోలి, మే 19 నేడు ట్రిపోలీలో జరిగిన ఒక ఊరేగింపు సందర్భంలో సిరినైకో అమీర్ అహమ్మద్ ఇద్రిస్ ఎల్ సెనుస్సీ ఉన్నకారు వెడుతూఉండగా ఒక టైమ్ బాంబు పేలినది తత్ఫలితంగా ముగ్గురు ప్రేక్షకులకు గాయాలు తగిలినవి

ఊరేగింపు బయ్యిదేరిన తరువాత అక్కడ మరి రెండు బాంబులు పేలినవి

ట్రిపోలిటానియా సిరినైకా, ఫెజాన్ సమాఖ్యగా ఏర్పడడానికి ప్రతిపాదనగా ఉన్న రాజకీయ పక్షాలవారి చర్య ఇది అని అధికారులు విశ్వసిస్తున్నారు

సిరినైకో అమీర్ లిబియా రాజ్యానికి రాజు ఫెజాన్ ఒక అమాయక ప్రాంతాలు సమాఖ్యగా ఏర్పడగానే ఆయన లిబియాకు రాజు అవుతారు ఐక్యరాజ్యసమితి నిర్ణయమనుసరించి ఈ సమాఖ్య ఏర్పడుతున్నది

50 లక్షల పెట్టుబడితో పారిశ్రామిక సహకారసంస్థల ఫెడరేషన్

హైదరాబాద్ ప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక తాటిబెల్లం పరిశ్రమదారుల సభలో మంత్రి వి బి. రాజుగారి వివరణ

హైదరాబాదు, మే 19 "దాదాపు యిరవై పారిశ్రామిక సహకార సంస్థలకు సంరక్షణ యివ్వడం ద్వారా మూలస్థానంలో ఉన్న పనివారిని కూడగట్టి సంఘటిత వ్యవస్థలో వారిని తీర్చిదిద్దడానికి ప్రభుత్వంవారు అయిదేళ్ల ప్రణాళిక నొకదాన్ని తయారు చేశారు"రని హైదరాబాదు కుటీర పరిశ్రమల మంత్రి వి బి రాజుగారు సర్వేలలో (నలొండ) మూసీనది ఆ భా తాటిబెల్లం మహోత్సవప్రారంభోత్సవం గావిస్తూ చెప్పారు 50 లక్షల పెట్టుబడితో 'పారిశ్రామిక సహకారసంస్థల ఫెడరేషన్' అనే పేరుతో ఒక సంఘం ఏర్పాటు చేయబడుతుంది ఆ పెట్టుబడిలో నాలుగోవంతు మొత్తం హైదరాబాదు ప్రభుత్వం వారు చందా చేయుటకు సమ్మతించారు పారిశ్రామికముగా అవస్తులను కేంద్రీకరించడమూ సరఫరా చేయడమూ ఇత్యాదులు ఫెడరేషన్ ముఖ్యపనులై యున్నవి చిన్న చిన్న యంత్రసామగ్రి, చిన్న చిన్న పరికరాలు, సంఘాలకు అత్యావశ్యకమైనట్టి వస్తువులు తయారు చేయుట, అలా తయారైన వస్తువుల్లో, స్థానికంగా ఎక్కడా అంతగా ఉపయోగించనట్టి వాటిని ఇతరత్రా అమ్మించే యేర్పాట్లూకూడా చేయవలసి ఉంటుంది

గ్రామంలోని పనివారిని ఎదుర్కొంటున్న అనేక సమస్యల్లో సరఫరైన ధరలకు పారిశ్రామిక ముడిసరుకులు సరఫరా చాలినంత లేకపోవడమూ, తయారైన వస్తువులను ఒక కట్టుబిట్టంతో విక్రయింపలేని వ్యవస్థ లేకపోవడమూకూడా చాలా ముఖ్యమైనవని మంత్రిగారన్నారు.

"హైదరాబాదులో పారిశ్రామిక ముడి వస్తువుల సంపత్తి కొదవలేనంతఉంది నూనె విత్తనాలు ప్రత్తి, ఉన్ని వెదుళ్లు, గడ్డి మొదలైనవి కొదవలేనంత లభిస్తాయి మనుష్య సహాయానికికూడా కొరవలేదు అయితే మనకు కొదవలేనిదల్లా పథకం వ్యవస్థబళ్ళే" అని ఆయనగా రన్నారు ఆయన ఇంకా ఇలా అన్నారు "ఈ తాటిబెల్లం పరిశ్రమ హైదరాబాదుకు కొత్తది అయితే హైదరాబాదులో దాదాపు 12 లక్షల తాటి చెట్లున్నాయి దాదాపు 80 లక్షల ఖర్జూరపు చెట్లున్నాయి ఈ తాళ్ళగీతమీద ఆధారపడి వుంటే కుటుంబాలు వేలకు వేలున్నాయి సంపూర్ణ సద్వినియోగం అయులు పరిచే ముందుగా పీరీ కందరికీ ఇతర శ్రామిక సోపాయాలు చూడవలసియుంటుంది శ్రామిక్రియ జ్ఞానం వినియోగించి పాటుపడితే ఈ శాస్త్రీయ పద్ధతి ఇంకా ఎన్నో ఉపయోగాలు కన్నాయి తాటి చెట్లపంటకి తెలిసింటే పంచదారకొరతతీర్చు కోవలసివుంటే యీ తాటిచెట్లు అందుకు బాగా ఉపయోగపడుతుంది ప్రభుత్వంవారు ఇదివరకే అయిదు తాటిచెట్లుంచేందాలను 56 వేల రూ ల వ్యయంతో కడిపించడానికి అవకాశం కల్పించివున్నారు మూడుశేళ్లలో అప్పుడే ప్రారంభమైనాయి 38 మంది గీతదార్లు అప్పుడే శిక్షణపొందుతున్నారు ఆ ఒక్కొక్కరికి నెలకి 18 మనిషికి 25 రూ ల స్టయిఫండు కూడా ఇవ్వబడుతున్నది అవతి కాలంలోనే తాటిచెట్లు పంపకంలో పెద్ద మొత్తాలుగా తయారుకొనగలదనీ యీ తాటి చెట్లను పూర్తిగాపుపయోగించుకోనే ప్రయత్నాలు కూడా సాగుతాయని ఆశిస్తున్నాను "

చేనేత సత్యాగ్రహం

125 మంది అరెస్టు

మదరాసు మే 20 నేడు నగరము వివిధ ప్రాంతాలలో పోలీసులు సుమారు 125 మందిని అరెస్టుచేశారు వాకలిపేటలో

కడపజిల్లా ప్రజాపార్టీ సభ

ఎన్నికలముందు మంత్రులు రాజీనామా యివ్వాలని తీర్మానం

కడప మే 18 కొత్తగా యేర్పాటైన కడపజిల్లా ప్రజాపార్టీ కార్యవర్గంవారు మంగళవారంనాడు పైజాదిగా యిరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై దేశమంతటా త్వరలో జరుగనున్న యెన్నికలు న్యాయంగా నిష్పాక్షికంగా జరుగవలెనంటే, ఎన్నికలకుముందు మంత్రులు రాజీనామా యివ్వడం అవసరమని కోరుతూ తీర్మానించారు

తిండి, బట్ట ఇరిగేషన్ ప్రాజెక్టులు చేనేత ఎత్తాగ్రహము మొదలుగాగల ఆ దేశ విషయాలపై సమావేశంలో చర్చ జరిగింది

ఎన్నికలకుముందు మంత్రులు రాజీనామా యివ్వాలనే తీర్మానాన్ని కంభంరెడ్డిగారు ప్రతిపాదించారు ఇటీవల జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికలతీరుచూస్తే, మంత్రులు అధికారంలో ఉండేట్లయిన ఎన్నికలు న్యాయంగా నిష్పాక్షికంగా జరుగగలవనే నమ్మకం కన్పించుటలేదని అందువల్ల, వారంతా తమతమ శాఖలను గవర్నర్‌కు ఒప్పగించి, ప్రభుత్వం నుండి వైదొలగాలని కంభంరెడ్డిగారన్నారు తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

పరిస్థితిని చక్కబరచ జాలవ దుకు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వెంటనే పౌరధాన్యం దుకాణాలను సెలకొల్పాలని ఆహారధాన్యాల రవాణాపై నిర్బంధాలు తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు వస్త్ర పంపిణీ విషయంలో గూడా ప్రభుత్వమును విమర్శిస్తూ రేషన్ కార్డులను ఆధారంగా గైకొని వస్త్రములను సప్లయి చేయాలని సూచించారు కండిగోట ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వాన్ని కోరుతూ యింకో తీర్మానం చేశారు (స్వ వి)

ప్రజాపక్షప్రచారం

రాజోలు తాలూకాలో ప్రకాశంగారి పర్యటన

రాజోలు, మే 16 టంగుటూరి ప్రకాశం పంతులుగారు సున్నా జానకయ్య రావు, అయ్యగారి సుబ్బారావు, కొండా జగదీశ్వరరావు తురగా పురుషోత్తం రామభద్రరాజు, వి. ఎస్ శాస్త్రిగార్లతోకలసి విస్తృత పర్యటనకై మే 15 న వచ్చారు అమలాపురం సూర్యప్రకాశరావుగారి యింట బసచేసిరి మధ్యాహ్నం మోరికి వెళ్ళి రాత్రి 8 గంటలకు తిరిగి వచ్చిరి అప్పుడు జరిగిన బహిరంగ సభలో ప్రకాశం ప్రజాపార్టీ పాపజాతీయములను వివరించిరి ఇట్టి పుపన్యాసములు మే 16 న పేరవరం అత్రేయపురం, కొత్తపేట పలివెల గన్నవరం జగన్నపేట, మోరిలలో ప్రకాశంగారు చేసియుండిరి రాజోలు సభలో రు 8 వేలు విరాళము పోగైనది అల్లూరి వరహాలు కాణి, సున్నా జానకయ్య రావు, స్థానిక కర్తృత్వంక్రింద చింతపల్లి చేనేత సహకార సంఘములవారు తలా రు 116/-లు, కస్తూరి భగవతమ్మగారు రు. 50/-లు విరాళమిచ్చిరి ఇచ్చట జరిగిన సభకు రామభద్రరాజాగారు అధ్యక్షత వహించిరి (స్వ వి)

గోదావరి బెల్టాలో ప్రకాశంగారి పర్యటన

అమలాపురం, మే 18 టంగుటూరి ప్రకాశం పంతులుగారు, బాపట్ల జగన్నాథ పిండి పల్లి రామభద్రరాజు, తురగాపురుషోత్తంగార్లు వి ఎస్ శాస్త్రిగారితోకలసి మాగాం, కట్టేలకొండ, మురమళ్ళ, ముమ్మిడివరం గ్రామాలలో నిన్న పర్యటించారు అద్భుత జరిగిన బహిరంగ సభలలో ప్రజాపార్టీ ధ్యేయాలను వివరించారు ఈపాటలు సే ద్రములలోను రు 1500 లకు పైగా విరాళములు వచ్చినవి

ఈరేంద్ర బెల్టాలో ప్రకాశంగారి 4 రోజుల పర్యటనలోను సుమారు రు 6 వేల వర్షకు విరాళములు వసూలైనవి

మోరిలో ప్రజాపార్టీసభ

ప్రకాశం పంతులు గారు ఇచ్చటికి మే 15 న వచ్చారు అకులబుల్లి సూర్యనారాయణగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో చేనేత పారిశ్రామికుల తరపున కటకం వెంకటరత్నం జానకూర్యప్రకాశరావు జిల్లా పిట్టి వీరమల్లయ్యగారు ప్రకాశంగారికి విన్నతి పత్రాలు సమర్పించారు భూపతి రాజేశ్వరరావు ప్రకాశంపంతులుగారు ప్రజాపార్టీ ఉద్దేశములను వివరించారు సభలో పలువురు ప్రశ్నలు వేశారు జానకి సూర్యానారాయణగారు అడ్డు ప్రశ్నలు యేరాదని ప్రకాశంగారు హెచ్చరించారు

అమలాపురానికి ప్రకాశం పంతులుగారి రాక

అమలాపురం మే 17 ప్రజాపార్టీ నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులుగారు రాజోలు తాలూకాలో తమ పర్యటన కార్యక్రమమును ముగించుకొని, మొన్న మధ్యాహ్నం మిట్టపికి వచ్చిరి విరితోపాటు ఎం ఎల్ సీలు నడింపల్లి రామభద్రరాజు, తురగా పురుషోత్తంగార్లు, అకుల బుల్లిస్వామి ఎ సుబ్బారావు గార్లు కూడా పర్యటిస్తున్నారు అలవరం, కొమరగిరి పట్టణాలలో ప్రకాశంగారు ఉపన్యసించిన సభలలో వరుసగా రు 277 లు రు 8[illegible] విరాళములు వచ్చినవి కోడూరు పాడులో నడింపల్లి రామభద్రరాజాగారు వారితమ్ములు కలిసి రు 560 విరాళమిచ్చారు ఇరుసుమండ గ్రామంలో సభ ముగించుకొని ఈవూరిలో పర్యటనమైదానములో ఎ బుల్లిస్వామిగారి అధ్యక్షతను ఏర్పాటైనసభలో ప్రకాశంగారు పాల్గొన్నారు మమునిసిపల్ చైర్మన్ కడు పూడి సూర్యనారాయణగారు వంతులుగారికి సన్మానపత్రము సమర్పించారు జి కోటేశ్వరరావుగారు ప్రకాశంసాహచర్యాలు చదివారు ప్రజాపార్టీ ఆవశ్యకతను గల కారణములను ప్రకాశంగారు భీకరులకు తెలియ చేసి, కాకినాడలో పాల్గొన్నారు సభలో ప్రజాపార్టీ కార్యక్రమమును నిర్ధారణ చేసుకోగలమనిరి ఇచ్చట సభలో రు. 350 విరాళములు వచ్చినవని సభకు ఎం ఎల్ ఎ వాడ్రేవు జగ్గరాజు, మునిసిపల్ కమిషనర్ టి సూర్యనారాయణ ప్రభృతులు హాజరైనారు (స్వ వి)

ఏజెన్సీప్రాంతాలలో ప్రజాపార్టీ

భద్రాచలం, మే 14 రుమ్మగూడెం జమీందారుప్పులు కోరాడ జానకయ్య అప్పల స్వామిగారు తాము కాంగ్రెస్ పార్టీనుంచి రాజీనామా యిచ్చితిమని, యీ 17 న భద్రాచలం తాలూకాకు ఏజెన్సీ ప్రాంతములలోని నూగూరు తాలూకాకు చెందిన వారినిచేర్చి ప్రజాపార్టీని యేర్పాటు చేయబోతున్నామని తెలియపరచు చున్నారు ఏజెన్సీ ప్రాంతములలో ప్రజాపార్టీ నిర్మాణం సంగతి వివరపూర్వకముగా తెలుపగలం స్వ వి

తాడేపల్లిగూడెం తాలూకా ప్రజాపార్టీ సమావేశం

తాడేపల్లిగూడెం మే 16 ఈ తాలూకా ప్రజాపార్టీ ప్రథమ సమావేశం మొన్న మధ్యాహ్నం, శ్రీ రామా రైసుమిల్లు పేడిమీద పడల సూర్యచంద్రరావుగారి అధ్యక్షతన జరిగింది సమావేశానికి సుమారు 60 మంది హాజరైనారు. కన్వీనర్ కిలారు కోటయ్యగారు, యే తరిసితులో ప్రజాపార్టీని యేర్పాటు చేయవలని వచ్చినట్టి వివరించారు పడల సూర్యచంద్రరావుగారు కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా విధానాన్ని విమర్శించారు పైడిమర్రి పట్టాభిరామయ్యగారు గాంధీజీ ఆశయాలను నెరవేర్చడమే ప్రజాపార్టీముఖ్య ఆశయమన్నారు.

ప్రజాపార్టీలో చేరలేదు

తాడేపల్లిగూడెం పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు జానకిపురపు మూర్తిరావు పి గోదావరి జిల్లా కాంగ్రెసు సభ్యులు తోట పెద అప్పారావుగార్లు (కప్పా పెంట పాడు) ప్రజాపార్టీలో యింతవరకు తాము చేరలేదనియు యింకముందుకూడా ప్రజాపార్టీలో చేరబలపిన అగత్యం కూడ లేదనియు ఈ ప్రభుయులు మా విలేఖరితో చెప్పారు

గూడూరు తాలూకా ప్రజాపార్టీ నిర్మాణం

గూడూరు, మే 17: నిన్న జాతీయ విద్యా కుటీరములో శ్రీ గుడ్డేటి వీరబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన క్రింద తాలూకా ప్రముఖులు సమావేశమై గూడూరుతాలూకా ప్రజాపక్షమును స్థాపించిరి గుడి వీరబ్రహ్మణ్యంగారు తాము గూడూరుతాలూకా కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామానిచ్చి కాంగ్రెసునుండి వైదొలగుటకుగల కారణములను తెలియబరచిరి పిమ్మట తాలూకా కాంగ్రెసు కార్యదర్శి కొల్లు వెంకటరెడ్డిగారు కార్యవర్గ సభ్యులు శ్రీ కర్నభద్రయ్య రాజు పాదారి రామసుబ్బారెడ్డి బి కృష్ణారెడ్డిగార్లు రాజీనామాల పత్రాలను చేసిరి ప్రజాపక్షమునకు శ్రీ గుడ్డేటివీరబ్రహ్మణ్యంగారిని అధ్యక్షులుగా ఎన్నుకొనిరి

కాంగ్రెసునుండి రాజీనామాలు

మద్రాసు మే 18 శ్రీ గోగినేని రామకృష్ణ ఎ అప్పారావు యస్ ఇస్మాయిల్ పీరాజీ, కె లక్ష్మీనరసింహారావు, డి కృష్ణమూర్తి పి హెచ్ కోటయ్య యం రామగోపాలరెడ్డిగారలు తమ కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిచ్చి ప్రజాపార్టీలో చేర నిశ్చయించినట్లు ప్రకటిస్తున్నారు గుంటూరు కాంగ్రెసు వంశాయతీ ధ్యులు బంగెన సీతారామయ్య వెంకటరత్న ఎ సూర్యనారాయణ గారలు తమ కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యిచ్చి ప్రజాపార్టీలో చేర నిశ్చయించుచున్నారు

కాంగ్రెస్ సభ్యత్వానికి ప్రకాశంగారి రాజీనామా

లేఖ తయారవుతున్నదని ప్రకటన

మదరాసు మే 20 కాంగ్రెసునుండి రాజీనామా ఇస్తూ ఇవ్వాళే లేఖ వ్రాయుచున్నానని ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారు తెలిపారు.

వారం రోజులపాటు ఆంధ్ర జిల్లాలలో పర్యటించి నేడే నగరమునకు తిరిగివచ్చారు

నేను ఎప్పుడో కాంగ్రెసునుండి రాజీనామా ఇచ్చివట్లు లెక్క కాని మామూలుగా పంపవలసిన రాజీనామా పుత్తరమును ఇవ్వాళ కాంగ్రెసు అధ్యక్షునికి పంపుచున్నానని ప్రకాశంగారు అన్నారు

ప్రకాశం పంతులుగారికి కాంగ్రెసుతో 44 సంవత్సరముల సంబంధ మున్నది 1907 సూరత్ కాంగ్రెసు మహాసభకు ఆంధ్ర ప్రతినిధిగా వెళ్లారు అంతకుపూర్వము మదరాసులో జరిగిన సభకు ప్రేక్షకుడుగ హాజరయ్యారు. మధ్య మధ్య ఏ కొద్దికాలమో తప్ప మొదటినుండి దేశభక్తి కొండా వెంకటప్పయ్యగారి తరువాత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకు అధ్యక్షులుగా యున్నారు

"అనుకున్న ప్రకారము ఆచార్య కృపలానీ మే 17 న కాంగ్రెసునుండి రాజీనామా ఇచ్చినందుకు చాల సంతోషముగ యున్నాడ నియు, కృపలానీ చర్య కాంగ్రెసు చరిత్రలో ఒక గొప్ప సంఘటన అని ప్రకాశంగారు అన్నారు కేంద్ర ప్రభుత్వ మంత్రి రఫీఆహమ్మద్ కిద్వాయ్ తీసుకొన్న చర్య కూడ అంతకన్న గొప్ప సంఘటన కాగలదని పంతులుగారన్నారు

పాట్నాలో జరుగనున్న మహాసభలో దేశముయొక్క భవిష్యత్ నిర్ణయము అవుతుందని కూడ ప్రకాశంగారు తెలిపారు

జిల్లాలో ప్రజలలో ఉత్సాహము సముద్ర తరంగాలులాగ ఉప్పొంగి పోతున్నదని పంతులుగారు వెల్లడించారు

ఉపాధ్యక్షుని మృతికి తిరుపతి పురపాలక సంఘ సంతాపం

తిరుపతి మే 18 ఈ పురపాలక సంఘంవారు యీ ఉదయం సమావేశమై ఉపాధ్యక్షులు కనగాల మునిస్వామి నాయిడుగారి మృతికి సంతాపము ప్రకటించుచూ తీర్మానము చేసిరి (స్వ వి)

రణ చేసుకోగలమనిరి ఇచ్చట సభలో రు. 350 విరాళములు వుట్టినవని సభకు ఎం ఎల్ ఎ వాడ్రేవు జగ్గరాజు, మునిసిపల్ కమిషనర్ టి సూర్యనారాయణ ప్రభృతులు హాజరైనారు (స్వ వి)

'ప్రదానశాఖలు ఇవ్వకుండా కాంగ్రెస్ మంత్రులసంఖ్యను పెంచి లాభంలేదు'

హైదరాబాద్ మంత్రివర్గ విస్తరణకు కేంద్రసూచనను నిరాకరిస్తూ సంస్థాన కాంగ్రెస్ నిర్ణయం

హైదరాబాదు మే 19 రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు కార్యవర సమావేశం నేటితో ముగిసిపోయింది హైదరాబాదు త్రివరంలో మరి యిద్దరు కాంగ్రెసు మంత్రులను చేర్చుకోవడానికి ఇండియా ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కార్యవర్గ వారు పూర్తిగా నిరాకరించారు

ఈ సందర్భంలో కాంగ్రెసు అధ్యక్షుడు డి. జి బిందూగారు అవలంబించిన వైఖరిని సమర్థిస్తూ, "అరికాళ్ళు, హోంశాఖల్లాంటి కీలక స్థానాలు అధికారమంత్రులే అజమాయిషీ చేస్తున్నంతకాలమూ పట్టిగా కాంగ్రెసు మంత్రులసంఖ్యను పెంచినంతమాత్రాన ప్రస్తుతి పరిస్థితిలో మార్పేమీ ఉండబోదని కార్యవరంవారు తమ అభిప్రాయం నిల్లడించారు

"ఇండియా ప్రభుత్వంవారు సరికొత్త ప్రతిపాదన లేవైనా చేస్తేతప్ప, సార్వజనిక ఎన్నికలు జరిగేట తివరకూమాత్రం ఇప్పట్లో మరి మంత్రివర లో విస్తరణజరిగే అవకాశమేమీ కనబడదు అటుతర్వాత సంపూర్ణమైన ప్రజాప్రాతినిధ్య మంత్రివరం ఏర్పడితీరుతుంది" అని కార్యవరంవారు అన్నారు

రానున్న సార్వజనిక ఎన్నికలకు అభ్యర్థులను నిలువబెట్టడానికి ఒక ఎన్నికల సంఘం నియమించే విషయమై కార్యవర్గంవారు ఎట్టి నిర్ధారణకూ రాలేదు

మాజీ మంత్రులకేసులో ముద్దాయి అబ్దుల్‌రహీం అభ్యర్థన

హైదరాబాదు, మే 19 "ఇదివరలోనే నే పడిగిన ప్రకారం నేను కోరిన కాగితాలు వాకు దయచేసి యిప్పించండి"అని మాజీ మంత్రుల కేసు ముద్దాయిలలో ఒకడైన అబ్దుల్ రహీం సదరు కేసును విచారిస్తున్న ప్రత్యేక న్యాయమూర్తికి నేడొక విన్నపం చేసుకొన్నాడు

సవర్ణ హిందువులను హైదరాబాదునుంచి తరిమివేసి, ఇతర దేశాలనుంచి వీలైనంతమంది ముస్లిం జనాభాను రప్పించి యిక్కడ కాళ్ళకింగా కాపురం పెట్టించి అవిధంగా హైదరాబాదును ముస్లిం ప్రాబల్యంగల రాజ్యంగా స్థాపించడానికి మేమందరమూ కలిసి కుట్ర పన్నినామని ప్రాసిక్యూషన్‌వారు చేసిన ఆరోపణను కొదిని ఖండించడానికి ఆ కాగితాలు తినకూ, తినకోడి ముద్దాయిలకూ చాలా ఉపయోగపడగలవని అబ్దుల్‌రహీం అవిజ్ఞాపనలో చెప్పుకొన్నాడు

హైదరాబాదులో జాతీయవైద్యవిధానాల అభివృద్ధికి 15 లక్షల వ్యయం

హైదరాబాదు మే 18 15లక్షల రూపాయల ఖర్చుతో భారతీయ వైద్యవిధానానికి ప్రభుత్వంవారు ప్రత్యేకంగా ఒక శాఖను ప్రారంభిస్తారని ఆహారమంత్రి భూల్చంద్ గాంధీగారు వల్లగొండ జిల్లా వైద్యసంఘం తరపున రాయబారం వచ్చిన ప్రతినిధి వరం వారికి తెలియ జేసినట్లు తెలిసింది ఈశాఖ భారతీయవైద్య యునానీ, హోమియోపతీ అన్నింటికీ పాటుపడుతుంది

హైదరాబాదులోని ఆయుర్వేదకళాశాలను అవసరానుకూలంగా తక్కిదిది మంచిస్థితికి తెస్తామని మంత్రిగారు ఆరాయబార వర్గవారికి మాటకూడా ఇచ్చినట్లు తెలుస్తున్నది భారత దేశానికి సంబంధించిన మూడువైద్య విధానాల్లోనూ ఆరితేరిన ఒక పెద్దవ్యక్తి నే ఆకళాశాలకు అధ్యక్షుడుగా నియమిస్తారట

ఈ భారతీయ వైద్యం మేరకు చికిత్సలు చేసే వైద్యుల రిజిస్ట్రేషనుకుగాను త్వరలోనే ఒక కానూనుకూలా చేయతలపెట్టినామని ఆహార మంత్రిగారు వెల్లడించారు

గ్రామాల్లో 104 దాకా ఆయుర్వేద వైద్యశాలలు నెలకొల్పడానికి ప్రభుత్వంవారు ఉద్దేశించారనీ అందులో రెండు వైద్యశాలల ఖర్చు ప్రభుత్వం భరిస్తుందనీ, మిగిలిన వాటిని స్థానిక సంస్థలు భరిస్తాయనీ ఇప్పుడు సంస్థానంలో 200 ఆయుర్వేద ఆసుపత్రులున్నవనీ హూడా భూల్చంద్ గాంధీగారు వెల్లడించారు

సికిందరాబాదుకు డా॥ సర్కారు రాక

సికిందరాబాదు మే 19 ఇండియా ప్రభుత్వంవారి ఆంగ్రసాలజీశాఖకు చెందిన డాక్టరు యస్ యస్ సర్కారుగారు నిన్న మధ్యాహ్నం హైదరాబాదులోని 'ఆంగ్రసాలజీ' శాఖ వ్యవహారాలను ఇండియా ప్రభుత్వంవారి ఈ శాఖ వ్యవహారాలతో సమ్మిళితం చేయుదలచుకొన్న సందర్భంగానే ఆయన ఇప్పుడిక్కడికి వచ్చినట్లు తెలుస్తున్నది

కవితాగానం

సికింద్రాబాదు, మే 17 గత ఆదివారం సాయంత్రం గాజుల్ సాహిత్య కళాపీఠమూ, ఆంధ్ర సారస్వతి పరిషత్తుశాఖ (సికింద్రాబాదు)ల వారిపక్షాన రాజేశ్వర గ్రంథాలయంలో సిదిసేట ఆంధ్ర సారస్వత పరిషత్తు శాఖాధ్యక్షులు, తెలంగాణా యువకవి వేముగంటి నరసింహశాస్త్రులుగారు కవితాగానం చేసిరి దివ్యవాణి పత్రికా సంపాదకులు కళాప్రీతి గృహులు మహాకవి శిరోమణి చివుకుల అప్పయ్యశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి కార్యదర్శి చల్లకవి బ్రహ్మగారు సూత్రధారత్వం సమాలతో పంక్తుల తిరపున కవిగారిని సత్కరించిరి

మద్యపానం మాన్పించడానికి రెండు పద్ధతులు

అఖిలభారత బీడీ కార్మికుల సభకు వెల్లోడీ సందేశం

సికిందరాబాదు, మే 19 "ప్రజలను శాశ్వతదుర్భాగ్యసంపంచి తప్పించడానికి రెండే రెండు మార్గాలేవి పద్ధతులున్నాయని, వీదజజానికి, ముఖ్యంగా వ్యవసాయ పారిశ్రామిక కార్మికులకు చాలినంత సంచితిండి లభింపజేయడమూ, వారికి విరామ వేళల్లో కాలక్షేపానికి వేరుమార్గాలు చూపెట్టడమూ ఇవే ఆ రెండు పద్ధతులనీ నమ్మేవాళ్ళలో నే నొకణ్ణి" అంటూ హైదరాబాదు ముఖ్యమంత్రి యం కె వెల్లోడిగారు ఇక్కడ జరుగుతున్న అఖిలభారత బీడీ కార్మికుల సభకు పంపిన సందేశంలో వెల్లడించారు

దొంగసారా దుకాణాల పట్టుబడి

మధిర మే 16 ఈనెల 15 న మధిర తాలూకా వ్యవసాయ కూలీ కాంగ్రెసు కార్యవర్గి యం ప్రభాకరరావుగారు నందిగామ తాలూకా జొన్నలగడ్డ గ్రామమునకు 5 పర్లాంగు దూరమున హైద్రాబాదు సంస్థాన గ్రామమయిన జేశేనేని పాలెమందు జవ్వాది రంగయ్య అను ఒక పెద్దబ్లాక్ మార్కెట్టు దారు దొంగసారాను దుకాణము పెట్టి అమ్ముచుండగా తెలు అనుచరులతో వెళ్ళి కొంత సారాయిని, జాడీలను పట్టుకొని పంచనామా చేయించి ఆగ్రామ మునసబ్ స్వాధీనము చేసిరి అదే సమయమున తిరిగివచ్చుచూ రాయపట్నమును పల్లెలో కూడా యిట్టి దొంగసారాయి దుకాణము ఇ కొకటి పట్టుకొని బట్టీలు స్వాధీనము చేసిరి

చిత్తూరుజిల్లా టీచర్ల మానేజర్లసంఘం

చిత్తూరు, మే 16 తూజిల్లా ఉపాధ్యాయ మేనేజర్ల సభ సమావేశము 12 న శేదీన యిచట సాయిబాబా టాకీస్ హాలులో పురపాలక సంఘాధ్యక్షులు పి రఘుపతి శెట్టిగారి అధ్యక్షతన జరిగినది ప్రతి మేనేజరు తమపాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయునికి నెల 1 కి రూ 8/ చొప్పున యివ్వవలెనన్న ప్రభుత్వ ఉత్తరువును రద్దుచేయుము సదరు మొత్తము ప్రభుత్వమే భరించవలెనని ఏకగ్రీవముగా తీర్మానించి విద్యాశాఖామంత్రిగారికి తంతి యివ్వబడినది ఈ మాటలోనుకు హాజరైన సభ్యులకు జేసి కార్యక్రమాలు అతిథ్య మొసగిరి చిత్తూరుశాఖశాఖ అతిథ్య మొసగిరి

క్రీడారంగం

నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్

మద్రాసు, మే 20 గత పొయంకాలం చేపాక్‌లో జరిగిన నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్ క్వార్టర్ ఫైనల్ ఆటలో బొంబాయి జట్టు ఉత్తరప్రదేశ్ జట్టును ఓడించెను పరిగా ఆట ముగిసే సమయానికి మూడు నిమిషాలు ముందుగా బొంబాయి జట్టువారు ఒకగోలు చేశారు ఉత్తరప్రదేశ్ జట్టు గోలుచేయలేదు

బొంబాయి ఫార్వర్డ్సు మహావేగంతో ఆట వడిపారు కొంచెం ఓ చుమించుగా ప్రతి నిమిషము వారు ఉత్తర ప్రదేశ్ గోలుపై దాడి చేస్తూనే ఉన్నారు బొంబాయి తరపున ఒలింపిక్ ఆటగాడు రొడరిగ్సు గోలుచేశారు

ఉత్తర ప్రదేశ్‌బాక్సు ముఖ్యంగా హాఫ్బ్యాక్సింగు గోల్‌కీపరు సెఖీ విశేషమైన సామర్థ్య ప్రదర్శించారు ఉత్తర ప్రదేశ్‌కు అంతిక్కన్న ఎక్కువగోల్సు కొకుండా కాపాడినది సెఖీ

ఉత్తర ప్రదేశ్ ఫార్వర్డ్సు తమకు లభించిన కొలది అవకాశాలను తిగివట్లు వినియోగించుకొనలేకపోయారు వారిలో కొంత బాగుగా ఆడినది ఇద్రిస్ అహ్మద్ ఒక్కడే

ఉత్తర ప్రదేశ్ ఫార్వర్డ్సు దాడులన్నిటినీ ప్రతిఘటించి తిరిగి తమ ఫార్వర్డ్సుకు బంతి అందించి వారికి విశేషంగా తోడ్పడిబొంబాయి విజయానికి చాలవరకు కారణమైది జి టి టి

కాలేజిఇన్‌స్టిట్యూట్ టెన్నిస్

ఉదకమండలం, మే 19 కాలేజిఇన్‌స్టిట్యూట్ టెన్నిస్ టూర్నమెంటు లేడీస్ సింగిల్స్ ఫైనల్‌లో కలకత్తాకు చెందిన లారావుడ్ బ్రిడ్జి శ్రీమతి ఎక్ కృష్ణమ్మను ఓడించారు స్కోరు 6 2 7-5 లారావుడ్ బ్రిడ్జి శ్రీందటి ఏడాదికూడా ఈ సింగిల్సు పోటీలలో గెలుపొందారు

మూడవ తరగతి రైలుపెట్టెలలో పంకాలు

న్యూఢిల్లీ, మే 18 ఇండియన్ రైల్వేలలోని మొత్తం 9 29d మూడవ తరగతి పెట్టెలలో ఇంతవరకు 1 800 పెట్టెలలో ఎలక్ట్రిక్ పంకాలు అమర్చడం జరిగినది ఈవేడాది మరి 1 028 పెట్టెలలో కూడా పంకాలు అమర్చడం జరుగుతుందని రైల్వేశాఖ స్టేట్ మంత్రి ఈరోజున పార్లమెంటులో ప్రకటించారు.

స్పెయిన్ దక్షిణాఫ్రికా రాయబార సంబంధాలు

మాడ్రిడ్, మే 19 స్పెయిన్, దక్షిణాఫ్రికా ప్రభుత్వాలు రాయబార సంబంధాలు ఏర్పాటు చేసుకోవానికి నిర్ణయం జరిగినట్లు నిన్న జనరల్ ఫ్రాంకో అధ్యక్షతన స్పానిష్ మంత్రివర్గ సమావేశాన తీరం ప్రకటన వెలువడింది

గుంటూరుజిల్లా చేనేత కేంద్రాలకు నూలుసరఫరా

అక్కల కోటయ్యగారి ప్రకటన

మద్రాసు, మే 19 గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అక్కల కోటయ్యగారు తమ జిల్లాలో చేనేతకు ముఖ్య కేంద్రములైన చీరాల పేట పొలాలం, చిలకలూరిపేట మొదలగు గ్రామాల్లో చేనేత కార్మికులకు బొత్తిగా నూలు సరఫరా అగుటలేదని, ఒక్క నూలుపోగు గూడా ముట్టని నూలుకార్డులను అశేషం తాము జూచామని ప్రకటిస్తున్నారు మూవర్ విలర్సు చేనేతవారు తమకు చేతనైయిచ్చిన నూలును యిష్టపట్టుకొని పోతుండగా, మధ్యమధ్యమున పోలీసువారు అటకాయించి బాధలు పెడుతున్నారని నూలుతోటా తీసుకొనుటకు గ్రామ మునసబ్ సర్టిఫికెట్ కావాలని అధికారులు నిర్బంధించడం ప్రాణసంకటంగా ఉన్నదని, యీలాంటి నిర్బంధాలు తొలగించాలని కోటయ్యగారు ప్రభుత్వాన్ని కోరుచున్నారు

మైసూరు ఆహారపరిస్థితి

బెంగుళూరు మే 18 "మైసూరులో ఆహారపరిస్థితి అదుపాజ్ఞ వాటలేదు ఆ దళగడచి గట్టెక్కవలెనంటే కేంద్రప్రభుత్వం మరి 50 వేల టన్నుల ఆహారధాన్యం కేటాయించి సాయపడవలెను అందులో సగం బియ్యంగానే ఉండవలెను" అని మైసూరు ఆహారమంత్రి టి మరియప్పగారు ఇవాళ వెల్లడించారు



కార్బైడ్ గాస్ లాంతర్లు

ధరలు తగ్గింపబడినవి

పదేండ్లు గ్యారంటీ కలిగివుండిన శ్రేష్ఠమైన కొత్తలాంతర్లు మంచి చేదీప్యమానమైన కాంతి కలవి వెంటనే ఆర్డరు యివ్వండి ఖరీదు రు 18/- పోస్టేజ్ ప్యాకింగు రు 5/- రెండు బాకాల తర్వాత ఖరీదు రు 86/- లు అవుతుంది

STANDARD W Co
Post Box No 288
CALCUTTA 1

సిలువ

క్రీస్తు సిలువ క్రైస్తవమతమునకు నాయకుడైన గవర్నరు కింద క్రమబద్ధ సిలువవేయబడి చనిపోయెను పరిమాణమునకు కొనిన సంగతికి జ్ఞాపకార్థ చిహ్నమైన సిలువను వింతగా దోపుచున్నగదా?

సొంతకార్యమైనవంత దేవుని పనిపైన ఇమిగా నుండును మానవ తత్వజ్ఞానము వనుసరించియుండును గాని క్రీస్తువంత తన పాపములకు పరిహారమునొంది రక్షింపబడినవానికి దేవుని శక్తియై యున్నది (1 కొరింథి 1:18)

"నేను భూమిమీదనుండి పైకి క్రక్కబడినప్పుడు అందరిని నాయొద్దకు ఆకర్షించుకొందునని" యేసు చెప్పెను (యోహాను 12 32) ఆయన చెప్పినట్లే ఆనేకులు సిలువవలన క్రీస్తుకొద్దకు ఆకర్షి పబడిరి యేసు సిలువలో ఆశ్చర్యకరమైనటియు అద్భుతమైనదియు శక్తికలదు అది మరణము కడకు ప్రేమించి బయంచిన ప్రేమ శక్తికిమించినదై యున్నది అది దేవుని రక్షణ శక్తి

The Roses Kotagiri (Nilgiris)



మీ గృహంలో సంపూర్ణ సంతృప్తి నిమిత్తం

ఎల్లప్పుడు వాడండి

లిప్టన్స్ హిమాలయన్ గోల్డన్ డస్ట్ టీ.

క్రిక్కరిసిన 12 వ వారము
జనతా టాకీస్‌లో (పల్లవరం)
సంసారం
ప్రజలు కోరినందున
రోజూ 3 ఆటలు మ 2, సా 6 రా 10 గం

ఓవర్సీర్ తరగతి

గవర్నమెంటు పరీక్షకు తయారగు టకు ఒక సంవత్సరపు ఓవర్సీర్ కోర్సు 18-6-51 నుండి ప్రారంభమగును ఎస్ ఎస్ ఎల్ సీలు (ప్యూపసియనవారు తప్పినవారున్ను) దరఖాస్తులు పంపుకొనవచ్చును ప్రాస్పెక్టసుకు, దరఖాస్తుఫారమునకు మణియార్డరు ద్వారా ఒకరూపాయ పంపవలె ప్రిన్సిపాల్, మద్రాస్ కాలేజ, మద్రాసు 3

శ్రీ వేంకటేశ్వర యాత్ర స్పెషల్
(టూరిస్టు కంపార్టుమెంటు)
తిరుపతి మొదలు హిందూ దేశ పూర్ణయాత్ర
తే 9-6-51 న తిరుపతినుండి బయలుదేరును
తిరుపతి [బాలాజీ] తుంగభద్ర పండరిపురం, పూనా బొంబాయి, నాసిక్ ఆగ్రా, మథుర, గోకుల బృందావనం, ఢిల్లీ, కురుక్షేత్రం, అంబాలా, అమృతసర్ హరిద్వార్ లక్నో, ప్రయాగ అయోధ్య కాశి, గయ కలకత్తా, భువనేశ్వరము, పూరి జగన్నాథము, సింహాచలము, రాజమండ్రి వెజవాడ, నెల్లూరు మొదలగు క్షేత్రములు కాళహస్తి [దక్షిణకాశి] వరకు—
3 క్లాసు టిక్కట్టు భోజనం పెద్దపట్టణములలో ట్రాము, బస్సు ఖర్చులతో సహా 825/— 31-5-51 లోగా 25-0 0 అడ్వాన్సు పంపి సీటు రిజర్వు చేసుకొనవలెను
వివరములకు కె మునిరెడ్డి, ల్యాండులార్డు 99 పార్లపల్లి, తిరుపతి [చిత్తూరుజిల్లా]

కావలెను
కేశవరెడ్డి హైస్కూల్, వేటంచెర్ల
(కర్నూలు జిల్లా)
ఈక్రింద నమూదువరిచిన భాషయవు పదవులకు, కరస్పాండెంటుగారికి 31—5—51 లేదీ లోపల చేరునటుల తగు అర్హతలు గల వారినుండి దరఖాస్తులు కోరడమయినది
1 ఒక తెలుగు హిస్టరీ బి టి లేక బి యిడి
2 రెండు తెలుగు పెండరి గ్రేడు టైయిండువారు
3 ఒక హిందీ పండితుడు - రాష్ట్రభాషా విశారద-ప్రవారత్ టెయినింగుతో సహా
4 ఒక తెలుగు వుడ్ వర్కు క్రాఫ్టు యిన్‌స్ట్రక్టర్
5 ఒక ఫిజికల్ టెయినింగు యిన్‌స్ట్రక్టర్-వై యం సి యే టెయిండు హయ్యరు గ్రేడు
6 ఒక తెలుగు విద్వాన్ పండితుడు
7 ఒక డ్రాయింగు మాస్టర్ హయ్యరు గ్రేడు-టి టి సి తో సహా
జీతములు, డియర్ నెస్ అలవెన్సు, ఇంటి బాడుగలు, గవర్నమెంటువారి స్కేలులను అనుసరించి యివ్వబడును
రిటైర్డు ఉపాధ్యాయులు కూడ దరఖాస్తులు పంపుకొనవచ్చును
ఇ. కే. వెంకటేశన్, బి ఏ.,
18-5-51 కరస్పాండెంటు

ఇండియా యునైటెడ్ మిల్సు లి,
నోటీసు
దిండుమూలమున తెలియపరచునదేమనగా, ఇండియా యునైటెడ్ మిల్సు లిమిటెడ్ వాటాదారుల మధ్యయి యొకటవ సాధారణ సర్వ సభ్య సమావేశము, దినుసు కార్యక్రమము జరుపుటకు, బొంబాయి టెలార్డు ఎస్టేటు, డౌగాల్ రోడ్డు మండలి ఇందూ హౌసులో కంపెనీ రిజిష్టర్డు ఆఫీసు నందు 22—6—51 లేదీ శుక్రవారము సాయంత్రము 4 గంటలకు (స్టాండర్డు టైం) జరుగును
(1) 31—12—1950 లేదీవరకు డైరెక్టర్ల నివేదికయున్ను ఆడిట్ చేయబడిన లెక్కల స్టేటు మెంట్లున్ను తీసుకొని అమోదించుట.
(2) ఆర్డినరీ, డెఫర్డు షెర్లమీద డివిడెండు డిక్లేరుచేయుట
(3) రొటేషన్ ప్రకారము రిటైరగుచు తిరిగి యెన్నికకు అర్హులైన వారిస్థానే మునుగురు డైరెక్టర్లను యెన్నుకొనుట
(4) కంపెనీ ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషన్ 92-వ ఆర్టికిల్ క్రింద జనరల్ మీటింగు వరకు, తమ పదవులను కలిగియుండి తిరిగి యెన్నికకు అర్హులైన డైరెక్టర్లను యెన్నుకొనుట
(5) ఈ పాలకుడు ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట
కంపెనీ షేర్ ట్రాన్సఫర్ పుస్తకములు 2-6-1951 లేదీ శనివారమునుండి 22-6-51 లేదీ శుక్రవారమువరకు, రెండురోజులుసహా మూసి యుంచబడును
బోర్డువారి అనుమతిని
బొంబాయి } అగర్‌వాల్ అండ్ కో,
30-4-1951 } ఏజంట్లు
నోటు జనరల్ మీటింగులో డివిడెండు మంజూరు కాబడి యున్న యెడల కంపెనీ రిజిష్టరులో 2-6-1951 లేదీ వాటికి పేర్లు నమోదై యున్న వాటాదారులకు 2-7-1951 లేదీ పోస్టుద్వారా పంపబడును
డివిడెండు వారంట్లు ఆటి వాటాదారులకు వారి రిజిష్టర్డు అడ్రెసు అకు పోస్టులో పంపబడును
ఇండియా యునైటెడ్ మిల్సు లిమిటెడ్ వాటాదారులకు

పర్మిట్ లేకుండా ధాన్యం రవాణాచేసిన ఫలితం

ఏడుగురికి 6 నెలల కఠినశిక్ష

కాకినాడ మే 17 విశాఖపట్నముజిల్లా వాకాడుకు పర్మిటు లేకుండా 81-12 50 వ తేదీన యానాం కాపురస్థుడు సూర్యనారాయణగారి కాలువకు 140 బస్తాల బియ్యం ఎగుమతిచేస్తుండగా పట్టుపడిన కరిలోవరాజు మరి ఆగురుపైన జిల్లా సప్లయి అధికారుగారు కేసు దాఖలు చేశారు హైకోర్టు ఉత్తర్వు ననుసరించి యీకేసు విశాఖపట్నంజిల్లా మేజిస్ట్రేటు వద్దకు మార్చబడెను ఆ మేజిస్ట్రేటుగారు 7 గురు ముద్దాయిలను శిక్షను 7 (3) అవసర వస్తువుల సప్లయిచట్టం (1946) క్రింద నేరములుగాయించి ఒక్కొక్కరికి ఆరేసి మాసములచొప్పున కఠినశిక్ష విధించుచు తీర్పు చెప్పారు (స్వ వి)

మిల్లుబట్టలను హెచ్చుధరకు అమ్మినందుకు 8 నెలలు శిక్ష

కాకినాడ, మే 17 మిల్లు బట్టలు కంట్రోలు ధరకంటె హెచ్చుధరకు అమ్మిన నేరమునకు అడిషనలు ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు వి పి హెచ్ వెంకట్రాజుగారు కాకినాడ బట్టల వ్యాపారస్థులు బొగ్గవరపు రామకృష్ణారావు సుందరరావు సోదరులు, గేదెల నరసిమూర్తి (సేల్సుమన్) గార్లకు మూడేసి మాసముల చొప్పున కఠినశిక్షలు విధించుచు గత సోమవారము తీర్పు చెప్పారి

భీమవరం తాలూకాలో 2900 బస్తాల ధాన్య సేకరణ

భీమవరం, మే 19 డిప్యూటీ కలెక్టరు కె ఎ అంబాశంకర్ గారు తమాలీలారు ఇవరసింహంగారితో కలిసి కోపల్లె గ్రామమునకు వెళ్లి అచ్చట 2 వేల బస్తాల ధాన్యమును సేకరించారు డిప్యూటీ తహసీల్దారు ప్రకాశరావు, ఆహారశాఖ ఉద్యోగులతో కలిసి కొండాడ గ్రామానికి వెళ్ళి అచ్చట మరొక 9 వందల బస్తాల ధాన్యమును సేకరించారు (స్వ వి)

ఇచ్ఛాపురం తాలూకా కాంగ్రెస్ రద్దు

ఇచ్ఛాపురం మే 17 ఈ తాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం, ప్రత్యేకంగా నిన్నటిదినం బల్లెడు అప్పలస్వామిగారి అధ్యక్షతన జరిగినట్లున్నూ రాష్ట్ర కాంగ్రెస్‌ను మంత్రివర్గ పక్షీయుల స్వాధీన పరచుకొనుటచే కాంగ్రెస్ ద్వారా యిక ప్రజాసేవ సాధ్యముకాదన్న అభిప్రాయముతో, యీ సమావేశములో, తాలూకా కాంగ్రెసును రద్దుపరచి వట్లున్నూ పదరు తాలూకా కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శి పంచే రంగస్వామిగారు తెలియ చేస్తున్నారు

ఈ సమావేశమునకు హాజరైన సభ్యులు, పంచాయితీదార్లు కాంగ్రెస్ నుండి రాజీనామా ఇచ్చారట. పిదప యం ఎ రామమూర్తి గారి అధ్యక్షతన ప్రజాపార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది ప్రజాపార్టీని యెందుకు యేర్పాటు చేయవలసి వచ్చినదీ, సమావేశంలో గౌతులచ్చన్న, త్రిపురాన రాఘవదాస్ ప్రభృతులు వివరపరచారు బల్లెడి అప్పలస్వామి గారు అధ్యక్షుడుగా కె కామరాజు, అరంగ బలరామయ్య గారలు కార్యదర్శులుగా తాలూకా ప్రజాపార్టీ యేర్పాటు చేయబడింది

సోంపేట తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

టెక్కలి, మే 18 సోంపేట తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం, నిన్న సోంపేటలో జరిగినది జిల్లా ప్రజాపార్టీ కార్యదర్శి త్రిపురాన రాఘవదాస్, అధ్యక్షుడు, గౌతు అచ్చన్న, దేవర అప్పలస్వామి కొత్తపల్లి పున్నయ్యగారలు, యే పరిస్థితులో ప్రజాపార్టీని యేర్పరచ వలసి వచ్చిందీ వివరపర్చారు కిసాన్‌ముద్దార్ ప్రజారాజ్య పార్టీ పక్షగాను కార్యకర్తలంతా, ప్రజాపార్టీలో చేరి సేవాదీక్షతో కృషి చేయాలని ఉద్బోధించారు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు పిందరి రామస్వామిగారు సభా, సమావేశమునకు వచ్చిన కార్యకర్తలు చాలామంది కాంగ్రెసులో తమతమ సభ్యత్వాలకు రాజీనామా యిచ్చి, తాలూకా ప్రజాపార్టీని నిర్మించుటకు తీర్మానించు కొన్నారు జిల్లా తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘాల నుండి యింతవరకు 60 మంది రాజీనామాలు యిచ్చారని త్రిపురాన రాఘవదాసుగారు తెలుపుచున్నారు.

గుంటపల్లిలో మాతా శిశు సంరక్షణాలయ స్థాపన

గుంటపల్లి మే 16 ఇచ్చట మూతపడుగా ఏర్పాటైన మాతా శిశు పరిరక్షణాలయమును జిల్లాబోర్డు అధ్యక్షుడు గొర్రెపాటి బుచ్చి అప్పారావుగారు నేడు ప్రారంభించారు సభకు అధ్యక్షత వహించిన డా॥ ఎల్ వి సీతాదేవిగారు మంత్రశాసనిత్వమును గూర్చి ఉపన్యసించారు జిల్లా ఆరోగ్యశాఖాధికారి సీ రామచంద్రరావుగారు యిట్టి పరిరక్షణాలయముల ప్రయోజనాలను వివరించారు ఒక పెంకుటిల్లు కొంత పరికరాలు, రు 200లు వగైరు వివరాలంగా యిచ్చిన గెడ్డం పశ్యాసి రావుగారి జాతృత్వమును జిల్లాబోర్డు అధ్యక్షుడు ప్రశంసించి అవకాశమున్న వారు యిట్టి వివరాళములను విరివిగా యిచ్చి జిల్లా అంతటా మాతా శిశు పరిరక్షణాలయముల స్థాపనకు దోహదమొయాలన్నారు సభకు విశాఖజిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ పట్నాయక్ గారు బోజరెడ్డి వర్సిటీ పట్నం హైస్కూలు విద్యార్థినులు భరతనాట్యమును ప్రదర్శించిరి గెడ్డం పశ్యాసి రావుగారి వందనములతో సభ ముగిసెను

ఎస్టేట్ల రద్దు విచారణ సంఘం

మచిలీపట్నం, మే 16 ఎస్టేట్ల రద్దువిచారణ సంఘంవారు జూన్ 12 నుంచి 16 వరకు ఏలూరు 19 నుంచి 21 వరకూ గుంటూరు 28 నుండి 30 వరకు నెల్లూరు పట్టణములలో పర్యటిస్తారు.

గుంటూరు పురపాలక సంఘ కమిషనర్ బదిలీ

ఉపాధ్యక్షుని ప్రాతికూల్యం

గుంటూరు, మే 15 ఈ పురపాలక సంఘ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న వి రవీంద్ర నాథగారిని విజయవాడకు బదిలీ చేయుట ప్రజల శ్రేయస్సుకు విరుద్ధమని తెలుపుచూ ఉపాధ్యక్షులు యం ఎ సలాంగారు పురపాలక సంఘంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించుటకు నోటీసు యిచ్చారు

అఖిలభారత హోమియోపతి వైద్యమహాసభకు అధ్యక్షత వహించిన డాక్టర్ యం సుబ్రాజాగారు

తంగంటాకీస్ ప్రారంభోత్సవం

మదరాసు మే 20: ఉత్తర మదరాసు తిరువత్తియూర్ హైరోడ్ మీద శ్రీ యం ఎ తంగవ్వబాబార్ నిర్మించిన "తంగంటాకీసు"కు నిన్న సాయంత్రం కార్పొరేషన్ స్పెషల్ ఇంజనీరు శ్రీ కి రామస్వామి శెట్టి ప్రారంభోత్సవము జరిపారు ఈ ఉత్సవమునకు కమ్యునిస్టు శ్రీ కి పారిసారథి నాయకర్ అధ్యక్షత వహించారు

శ్రీ కి రామస్వామి శెట్టిగారు ప్రసంగిస్తూ విశాఖపట్నము మునిసిపాలిటీలు నిర్వహించుట లాభకరమైనదనియు సినిమాహాళ్లను నిర్మించుటకు ప్రజలు వ్యక్తులకు ప్రోత్సాహమివ్వవలెనని చెప్పారు ఉత్తర మదరాసులో నిర్మాంతి అయినస్థలములో అందమైన టాకీసును కట్టినందుకు శ్రీతంగప్ప బాబార్ ను అభినందించారు

శ్రీ పార్థసారథి నాయకర్ మాట్లాడుతూ ఈరోజుల్లో ఎంత డబ్బు అయినా ఖర్చుపెట్టవచ్చును గాని అధికార్ల చుట్టూ తిరుగుట సులభమైన పనిగాదని చెప్పి వ్యవస్థ్రయాసలన్నీ పడి చక్కటి సినిమాహాలు కట్టించినందుకు నిర్మాతలను ప్రశంసించారు

1942 లో పునాదివేసిన యీ టాకీస్ నిర్మాణమునకు 8 లక్షలు వెచ్చించినదనీ, 4 లక్షలు ఖర్చుఅయిందనీకూడ తెలిపారు

మూతబడిన టాకీస్ 150 అ పాడవు, 50 అ ఎడల్పువుండి 1500 మంది విశ్రాంతిగా కూర్చునుటకు వీలుగయున్నది ప్రారంభోత్సవమునకు కమ్యునిస్టు శ్రీ పాండ్యన్, తిరువిరస్థానిక పెదలు పలువురువచ్చారు సభాధ్యక్షత్రి పరికరములను సప్లయిచేసిన జనరల్ కేడియోసప్లయి కంపెనీవారికి శ్రీ తంగప్ప బాబార్ రజతపాత్రను బహూకరించారు వచ్చినఅతిథులకు తంగంటాకీస్ యజమానులు అల్పాహారవిందు చేశారు శ్రీ ఎ టి బాలకృష్ణన్ వందనము అర్పించారు "మర్మయోగి" చిత్రముతో ప్రదర్శనము ప్రారంభమయ్యెను

మదరాసు వార్తలు

దొంగ సారాయము కేసు

చెన్నపట్నం, మే 18 తిరవల్లిక్కేణి మాట్టాన్ కుప్పమునకు చెందిన మురుగన్మార్ అనే 50 యేండ్ల స్త్రీ పీకపిట్టలో 8 డాల్లా డబ్బాలందు 8 గ్యాలన్ల సారాయము ఉంచుకొనియున్నందుకు పోలీసులు మొన్న పట్టుకొనిరి అమెకు నిన్న రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు 2 మాసాలు కఠినశిక్ష విధించెను

మదరాసు కార్పొరేషను బంట్రోతులు అప్పర్లరుల జీతాలు వృద్ధి చేయగోరుచు కమిషనరువద్దకు కాన్సిలర్లు డి కె కన్నప్పర్ జి రాజమన్నారు ఎస్ జీవరత్నంగార్లు రాయబారం పెట్టిరి కనీస వేతనాల నిర్ణయ సంఘం నివేదిక ప్రభుత్వంవారు ప్రకటించే వరకు యేమీచేయ వీలుండదని వారు చెప్పారు

అంతర్జాతీయ సమావేశానికి మదరాసు ప్రతినిధులు

మదరాసు మే 17 ఉష్ణమండలములలో భూమి వినియోగము గురించి సింహళములోని నవరా ఎలియా నగర పెప్టెంబరు 17 నుండి 29 వరకు జరుగు అంతర్జాతీయ సమావేశమునకు మదరాసు ప్రభుత్వ వ్యవసాయ డైరెక్టరు బళ్ళారిలోని భూసారవిభాగ అసిస్టెంటు డైరెక్టరు మదరాసు తరపున ప్రతినిధులుగ వెళ్లెదరు

మురికికూపాల అభివృద్ధి

మదరాసు మే 19 కార్పొరేషన్ 'మురికి కూపాల' అభివృద్ధి సంఘంవారు నగరంలో నున్న పేదసుడిసెల ప్రాంతాలన్ని తొలిగించి వాటిని బాగుచేయడాన్ని గూర్చి కమిషనరుకొన్ని సూచనలుచేశారు ప్రభుత్వం వద్ద పుచ్చుకున్న ఋణంతో నడిపెలున్న చేటలలో నీటివసతులు దీపాలు ఏర్పాటు చేయాలి ప్రయివేటు అక్షులను గుడిసెల ప్రాంతాల, యజమానులు అవని చేయించవున్నతో పట్టకు పెట్టులుఆక్షు ప్రకారం వారి పై చర్య తీసుకోవాలి జారీటవును అంగప్ప నాయకుపేటి మున్న గుచోట్ల రోడ్డుప్రక్కలవ ఇరుకుసందులలో స్థిరనివాస మేర్పరచుకొన్నవారు సుమారు 5000 మంది గలరు ఇట్లా అన్ని ప్రాంతాలలోనున్న వారి జనాభా లెక్కలు తీసి వారి గుడిసెలు తొలగించి వారికి వేరే బసలు ఏర్పాటుచేయాలి అని కమిటీవారు నిశ్చయించేరు

చేనేత హార్డ్వేర్ సభలు

మద్రాసు, మే 19 దిగువ పోర్టోన్న గ్రామాలలో ఈ 16 వ చేనేతవారి హార్డ్వేర్ జరిగినట్లు తంతివార్తలు వచ్చినవి

నెల్లూరు, అంబాజీపేట, నర్సాపురం, కందుకూరు, అకివీడు, జోగిపర్రు, కొరవవాడ, గొల్లప్రోలు చేబ్రోలు కొండముంజులూరు తాడేపల్లి పైలవరం పెదగుడిపల్లి, అవనిగడ్డ రవీంద్రపురం, తాటుపర్తి, యార్లగడ్డ బద్వేలు, విస్సన్నపేట, మండపేట, నందిగామ, కరణంపేట

అశక్తులైన వృద్ధ నటకులకు ధనసహాయం

నాటక కళాపరిషత్తు వారిచే నిధి ప్రారంభం

తెనాలి, మే 17 తమ కళాశాలలందే ప్రజలనురంజింపచేసి, వృద్ధాప్యంవల్లగాని తదితర కారణాలవల్లగాని అశక్తులైన నటకులకు ధన సహాయం చేయాలన్న సంకల్పముతో, ఆంధ్రనాటక కళా పరిషత్తువారు, నేటి సమావేశ లో ఒకనిధిని ప్రారంభించారు

ఈ ఉదయం పరిషత్తు సర్వసభ్య సమావేశం యం ఆర్ అప్పారావుగారి అధ్యక్షతన జరిగింది పసల సూర్యచంద్రరావుగారు పరిషత్తుకాలపు కార్యక్రమాలను సమీక్షించుచూ కళాభివృద్ధికై ప్రభుత్వం సహాయపడవలెనన్నారు ఈ సంవత్సరపు బడెట్‌లో జాతీయ నాటక రంగాభివృద్ధిని గురించి సూచనగా ప్రస్తావించుట అవసరముగా ఉన్నదని అభిప్రాయపడారు రాఘవ కళామందిర నిర్మాణం విషయమై తీర్మానాలే గాని పనిమాత్రం జరుగనందుకు విచారం వెలిబుచ్చారు

అనంతరం పరిషత్తువారు సర్దార్ పటేల్ అరవిందఘోష్, రామలింగారెడ్డి జనమంచి శేషాద్రిశర్మ, వేటూరిప్రభాకరశాస్త్రి రొట్టెం రాజా రావు రాయప్రోలు సుబ్రహ్మణ్యం విక్రమ దేవవర్మగారల మృతికి సంతాపం ప్రకటించారు

కొంతకాలం ప్రజలను రంజింపచేసి వృద్ధాప్యమువల్ల కాని, మరి యేయితర కారణములవలనకాని అశక్తులైన నటులకు ధనసహాయము చేయుటకై నిధిని యేర్పాటు చేయాలని దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు తీర్మానం ప్రతిపాదించారు స్థానం నరసింహారావుగారు తీర్మానమును బలపరస్తూ, యిది సమ్మానమంటే ఉత్కృష్ట కార్యమన్నారు పరిషత్తువారు తమకు ఉత్తమ మని తోచిన నాటకమును అనేకచోట్ల ప్రదర్శించి, తద్వారా వసూలైన ధనమును నిధిని చేర్చవలెనని నటులు గూడా ప్రదర్శనలిచ్చి నిధికేకరణకు తోడ్పడవచ్చునని సూచించుచూ బందా కనకలింగేశ్వరరావుగారు రు 116/-లు నిధికి విరాళమిచ్చారు నిధిని కట్టుదిట్టంగా చేయాలని కాళ్లూరి సుబ్బారావుగారు సూచించారు శ్రీకోట్ అటలజ్వారా డబ్బు సంపాదించి పట్టు నటులు డబ్బు సంపాదించి యివ్వాలని దాడి గోవిందరాజులుగారు సూచించారు కాజ వెంకట్రామయ్య, యం ఆర్ అప్పారావు, కోటగిరి పార్థసారథి ప్రాంతం నరసింహారావు, పసల సూర్యచంద్రరావు, ఘంటసాల బలరామయ్యగారలు, గుడివాడ ఆంధ్రకళాపరిషత్తువారు తలా 116/- విరాళము లిస్తున్నట్లు ప్రకటించారు శ్రీమతి పూర్ణిమ, బాపట్ల జాతీయకళామందిరంవారు రాజమండ్రి రాఘవకళామందిరంవారు యతిరాజయ్య, తలా అర్ధ నూటపదహార్లిచ్చారు శ్రీమతి ఆర్ నిర్మల 25/- డా॥ చంద్రమౌళి నత్యనారాయణ 120/- ఇంకా కొందరు విరాళము లిచ్చారు. ఈ విధంగా 1200/-లు వసూలైంది

నాటకములపై వినోదపు పన్నును రద్దు చేసినందుకు కొలవాడ గోపాలరెడ్డిగారికి కృతజ్ఞత తెలిపే తీర్మానమును పసల సూర్యచంద్రరావుగారు ప్రతిపాదించారు డి వి నరసరాజు గోపాలరాయశర్మగారలు ఈ తీర్మానం గురించి మాట్లాడే సందర్భంలో ఆంధ్ర నాటక సంస్థలు వినోదపు పన్ను తొలగింపవలెనని ఆందోళన చేయగా తిమళ ఇప్పటి సంఘ విన్నపము ఫలితముగా పన్నును రద్దు పరచినట్లు ప్రకటించుట అన్యాయమని అన్నారు

జాతీయ రంగశాలా నిర్మాణానికై ప్రభుత్వం సహాయం చేయాలని డా॥ రాజారావుగారు తీర్మానం ప్రవేశపెట్టారు. తెనాలి రాజమండ్రి పురపాలకసంఘాలు యీ నిర్మాణమునకు ధనసహాయం చేయ దానికి సంసిద్ధత చూపినవని, యితర సంస్థలు ప్రభుత్వమునూడా తోడ్పడాలని వీరన్నారు మంగళంపల్లి చంద్రశేఖరంగారు, మాట్లాడుచూ స్థానిక పంచలు రంగశాలా నిర్మాణానికై ధనమును ప్రత్యేకిస్తూ నేసిన తీర్మానాలకు ప్రభుత్వం ఆమోదించుటలేదని ఏలూరు పురపాలక సంఘ తీర్మానం యిలాగే అయిందని చెప్పారు

వినోదపు పన్నును రంగశాలా నిర్మాణానికి స్థానిక సంస్థలు వినియోగించ వచ్చు నని కాజ వెంకట్రామయ్యగారు అన్నారు

ప్రభుత్వం స్థానిక సంస్థలకు గ్రాంటు నిచ్చినాని, లేక అప్పులు తీసుకొనే అధికారాలిచ్చినాని తోడ్పడితే, రంగశాలను నిర్మాణ పనచ్చునని, పన్ను మినహాయింపు ట్రావుగారు అభిప్రాయపడ్డారు తీర్మానము ఆమోదింపబడింది

హైదరాబాద్ ప్రభుత్వము గూడా వినోదపు పన్నును రద్దుచేయాలని కోరుచూ చేయూరి అంజనేయశర్మగారు తీర్మానం ప్రతిపాదించారు కృష్ణాజిల్లాలో నాటక ప్రదర్శనాలకు యితర కొలతేపాలకు ప్రత్యేకానుమతి తీసుకోవాలన్న నిబంధనను రద్దు చేయాలని మిక్కిలినేని నిరాధా కృష్ణమూర్తిగారు ఒకతీర్మానంపెట్టారు భోగపు మేళము లనిషేధంవల్ల, భరతనాట్యమునకు పన్నుంటే దని శ్రీమతి కొమ్మూరిపద్మావతిగారు తీర్మానము ద్వారా ప్రభుత్వానికి తెలియజేయుచున్నారు

కాళువమందిరమును నిర్మించి నందుకు బళ్ళారి వారిని అభినందిస్తు పై మూడవతీర్మానములుగారు తీర్మానంపెట్టారు విజయవాడలో కాళువకళామందిర నిర్మాణానికి జరిగిన ప్రయత్నాలను కొలవెంకట్రామయ్యగారు వివరిస్తూ యీ ప్రయత్నాలన్నీ విఫలమవడానికి ప్రభుత్వమే కారణమన్నట్లుగా చెప్పారు

పరిషత్తు తరపున కోటగిరి పార్థసారథిగారు త్వరలోనే పాశ్చాత్య దేశాలకు వెళ్లి అచటి నాటకరంగమును పరిశీలించి వస్తారని సమావేశంలో ప్రకటింపబడింది

మంగళగిరి కస్తూరిబా హాస్టలు

మంగళగిరి మే 15 1951-52 లో ఉన్న తమ విద్య సభ్యత్వంచేసారికి స్థానిక కస్తూరిబా హాస్టలువారు ఉచిత భోజనవసతు లీయమన్నారు దరఖాస్తులు జూన్ 1 లోగా కార్యదర్శిగారికి తమ దరఖాస్తులు అందజేయగలరు.

తెనాలిలో జరిగిన ఆంధ్రనాటక కళాపరిషత్ 17 వ వార్షికసభకు అధ్యక్షత వహించిన శ్రీ కూర్మ వేణుగోపాలస్వామిగారు (ఆంధ్రవిశ్వకళాపరిషత్తు రిజిస్ట్రారు)

రాష్ట్రవార్తలు

విజయవాడ

పోలీసుబోర్డు సభ్యులు ఈ తాలూకా తహశీల్దారు కె వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన ఇటవల ఇక్కడ సమావేశమై ఇచ్చట మిలటరీవారి ఉపయోగార్థము ఒక విశ్రాంతి భవనమును నిర్మించనని ప్రభుత్వమును కోరుతూ ఒక తీర్మానం చేశారు రద్దయిన జమీదారీల బాపతు బంజర్లను వీడపై కులకు కేటాయించమని, సైనికులకు యిచ్చిన భూములపై జాల్మాపాలు, శిస్తులు విధించవదనీ, సైనికులకు యిచ్చిన భూములకే రాజకీయ బాధితులకు కూడా కేటాయించవదని కోరుతూ జిల్లా కలెక్టరుకు ఒక విజ్ఞప్తి పంపవలెనని నిశ్చయించుకొన్నారు.

గుంటూరు

ఈ 12 వ ఇక్కడ ఆంధ్రరాష్ట్ర చేనేత బడిసజాతుల సంఘ సర్వసభ్య సమావేశం తులాబంగుల జాగేశ్వర రావుగారి అధ్యక్షతన జరిగింది రాజోయే ఎన్నికలలో తమ సంఘం తిప్పక పోటీచేయాలని నిర్ణయించుకొన్నారు. ఈ సందర్భంలో ముఖ్య రాజకీయపక్షాలతో సంప్రదింపులు జరుపుటకు ఐదుగురు సభ్యులుగల ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు రజకవాడలో పై నెల 1 వ వారంలో శాశ్వత తరగతులు నిర్వహించాలనీ, చేనేత సభ్యాగ్రహాన్ని బలపరచాలనీ తీర్మానించుకొన్నారు రాష్ట్రమహాసభ జాతీయలో జరపాలని విశ్వేయించారు

జగ్గయ్యపేట

శ్రీ సీతారామనామ సంకీర్తనసంఘము (గుంటూరు) వారు డా॥ భూపాళ సీతారామశాస్త్రిగారి ఆహ్వానమునపై ఇచ్చట ఈ 5, 6 7 లలో భగవన్నామ సంకీర్తనం జరిపారు సంకీర్తన మహిమను గూర్చి పంగులూరి రాఘవయ్య, రాగం ఆంజనేయులు గార్లు ఉపన్యసించారు. 7 వ డా॥ సీతారామశాస్త్రిగారియింట నామసంకీర్త సంఘశాఖను నెలకొల్పారు ఇట్టి శాఖలు పూర్తిగా స్థాపించబడవలెనని పమ్మాల రామకృష్ణయ్యగారు తమ ఉపన్యాసంలో చెప్పారు.

అనకాపల్లి

విశాఖజిల్లా ఉపాధ్యాయ సంఘమువారి ఆధ్వర్యాన ఇచ్చట ప్రథమ శాశ్వతశిక్షణ కేంద్రం ఈ 14 వ తారీఖు ప్రారంభమైనది 14 పాఠశాలలకు చెందిన 54 గురు ఉపాధ్యాయులు ఇందు పాల్గొన్నారు ఎ ఎల్ నారాయణగారు పరిశీలకత్వము వహించిరి జిల్లా విద్యాశాఖాధికారి జి కామేశంగారు ప్రారంభోపన్యాసమిచ్చారు డి వి ఎస్ నారాయణమూర్తిగారు శిక్షణాధికారము వహించి వున్నారు.

బుర్రూరు

గ్రామ ప్రాంతములు రేడియోనింగ రదు మూలముగా ఏర్పడిన ఆహార క్లిష్టతను తొలగింపజూస్తి మూర్తి నారాయణ నాయుడుగారు కృషిచేశారు రైతులు 100 మణుగుల బియ్యమును ఇచ్చినకముగా యిచ్చి, దీనిని వీదలకు కంట్రోలు వెలలకు అమ్ముటకు సమ్మతించారు ఈ సందర్భములో ఈ 18 వ పాలకొండ తాలూకా కాంగ్రెస సభ్యుడు పి సింగన్నాయుడుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది ప్రభుత్వమువారి ఆహారపదార్థముల పంపిణీ విభాగమును కాలు పరాంకుశంగారు విమర్శించారు కొత్తి మూర్తినారాయణ నాయుడుగారు అధ్యక్షుడుగాను, పి శాతన్నాయుడు పి కోటినాయుడు, కొత్త రామినాయుడు, కాళవకురమున్నగాగల సభ్యులుగాను గల ఒక ఆహార సహాయక సంఘమును ఎన్నుకొన్నారు ఈ సంఘము మళ్లీ పంటకాలము వచ్చువరకూ ప్రభుత్వ సహాయములేకనే స్థానిక ప్రజలకు కంట్రోలు వెలలకు రిండిగింజలు సరఫరా చేయించుటకు కృషిచేయదరు

పెద్దాపురం

ఈ పట్టణ యువజన కాంగ్రెసు సభ్యులు గోపిన చంద్రరావుగారి అధ్యక్షతన ఈ 15 వ వారి రాత్రి సమావేశమై తమ సంఘమును రద్దుచేయ తీర్మానించుకొన్నారు సభలో చల్ల అప్పారావు, అల్లక చినవీరభద్రంగార్లు సభాధ్యక్షుడు ప్రసంగించారు చేనేత సత్యాగ్రహాన్ని బలపరస్తూ, ఒక తీర్మానము చేశారు తమ తమ కాంగ్రెసు సభ్యత్వములకు రాజీనామా లీయ నిశ్చయించుకొన్నారు.

తోడవరం

మద్రాసు ప్రభుత్వ 'న్యూట్రిషన్ ఆఫీసరు' గారు ఇచ్చటకి ఈ 16 వ తేదీ చిరిళ్ళ పాలులను తినిపించారు చోడవరం స్టోర్సు అధ్యక్షుడు కల్లూరి జగన్నాథం ప్రభృతులు ఈ తాలూకాలో వర్షముల లేమివలన ఏర్పడిన ఆహార క్లిష్టతను అధికారికి తెలియజేసినట్లు తెలుస్తోంది రైతులకు బి ఫారము అయినప్పుడు 12 బస్తాల చొప్పున అందరకూ అందచేయమనీ, తూర్పు జిల్లానుండి ధాన్యం దిగుమతి చేయించుకోవలెనని ఫ్రీ పర్మిట్లు యిప్పించమని కోరారు అధికారిగారు తగు చర్యలు అమలుజరుపగలమన్నారు.

కావలెను
గోదావరిలో (కృష్ణాజిల్లా)నూ ఆంధ్ర దైనిక, పవిత్రవార భారతి మాసపత్రికలకు వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు ఏజెన్సీలు కావలెను. ఇట్లు
మేనేజరు ఆంధ్రపత్రిక

విజయ సింధూరము
(రజతపిష్టి)
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులమురు 4 0 0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హైదరాబాదు

AT LESS THAN HALF PRICE
ONLY FOR 3 WEEKS
GTD. 10 YEARS
POCKET WATCH
16" SIZE-NON JEWEL R 2/- 8" SUPERIOR Rs. 15/-
PARKER SI MODEL Rs 3/- 99 SUPERIOR-Rs 5/- POSTAGE FREE ON ORDER FOR TWO
NO 107
6 JEWELS CHROME 6/- 30/-
" " ROLLED GOLD 7/- 56/-
15 " CHROME - 8/- 40/-
" " ROLLED GOLD- 9/- 45/-
" SUPERIOR 9/- 48/-
NO. 108 SIZE 8-4
5 JEWEL NICK